


విసుడు విసుడు
పాఠకులారా-ఈ అయోధ్య
రాముని గాథ

- వివాదం నుండి ప్రారంభం వరకు
- ఎందరో అపూర్వ భక్తజనుల త్యాగఫలంతో
- 1959- 2024 అయోధ్య చరిత్ర
- అసలు ఎవరీ కేకే నాయర్ ఆయనకు అయోధ్యకు లింకులు ఏంటి?
- ఓ మహా పురుషుడి మాటలతో నివ్వెరపోయిన సుప్రీమ్ కోర్ట్


17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం | 22 జనవరి 2024 | పేజీలు 11


n అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ -

విన్నవారికి విన్నంత.. చూసిన వారికి తరించినంత జన్మజన్మల పుణ్యఫలం ఆ అయోధ్య మందిర దర్శనం. జైశ్రీరామ్... వివాదం నుండి ప్రారంభం వరకు. ఎందరో అపూర్వ భక్తజనుల త్యాగఫలంతో ఆ మహా పురుషుడు





అట్టహాసంగా ప్రధాని మోడీ చేతుల మీదుగా అయోధ్య రామయ్య బాల రాముడు విగ్రహం ప్రతిష్ట

ఆ రామభద్ర ఆచార్య తెలిపినట్లుగా సరయూనది నుండి ఇంత దూరంలో అయోధ్య ఉంది అన్నట్లుగా అక్కడ లభించిన బాల రాముడు విగ్రహం ప్రతిష్టించారు.

రామభద్ర ఆచార్య మాటలతో నివ్విర పోయిన హైకోర్టు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తులు. ఇలా చెప్పుకుంటూ కేకే నాయర్ ఆయనకు అయోధ్యకు ఉన్న లింకులు వినుడు వినుడు పాఠకులారా ఈ అయోధ్య రాముని గాథ అంటూ మేజర్ న్యూస్ ప్రత్యేక కథనాన్ని ప్రచురించబోతు న్నాం...

మిగతా 04 ▸▸



## బాధ్యతతో సమాజ శ్రేయస్సుకు

# కృషి చేద్దాం

### జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సమాజ శ్రేయస్సుకు ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతగా కృషి చేద్దామని జిల్లా ఎస్పీ కే కే ఎన్ అన్బురాజన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్డిటి ఆధ్వర్యంలో నిర్వహించిన 10 కే రన్, 5 కే వాక్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నగర కమిషనర్ మేఘ స్వరూప్, జడ్పీ సీఈవో నిధియా, ఆర్ డి టి సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్, మహిళా విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ అనంతపురం జిల్లాలో సేవా దృక్పథంతో చేస్తున్న అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు తమ వంతు సహకారాన్ని అందించడం గర్వకారణమని కొనియా డారు. సమాజం కోసం నిత్యం తోడ్పాటు అందించేవారు ఎంతో గొప్పవారు అని తెలిపారు. ప్రస్తుత సమాజంలో సమాజానికి కూడా ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా ఒక కిలోమీటర్ ఒక జీవితం పేరుతో రన్ ను నిర్వహించి పేదలకు అండగా నిలుస్తున్న ఆర్ డి టి సంస్థ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## తాను నమ్మిన సిద్ధాంతమే ఎమ్మెల్యే తిప్పేస్వామికి

# 2024లో సీటు కొంప ముంచిందా?



● తిప్పేస్వామి

● ఈర లక్కప్ప

ఎమ్మెల్యేగా గెలుపొందిన తొలినాళ్లలోనే ఇవే నాకు చివరి ఎన్నికలు అని భావించారో ఏమో కానీ మొత్తం మీద ఎమ్మెల్యే తిప్పేస్వామి దీపంఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న భావనలతో ముందు వరుసలో నిలుస్తూ ఎంతో మంది శక్తివంచన లేకుండా పార్టీ కోసం పనిచేసిన నేతలని, కార్యకర్తలని పక్కనపెట్టడంతో తాను నమ్మిన సిద్ధాంతమే వెంటాడి' వేటాడి ఈ భారీ ఎన్నికల్లో సీటు చేరిందా అన్న భావన ఆ పార్టీ శ్రేణుల్లో నెలకొంది. ప్రధానంగా నియంత ధోరణితోనే వ్యవహారిం చడమే అతనికి టికెట్ గల్లంతుకు కారణం అయ్యిందన్న వాదనలు సైతం బలంగా వినవస్తున్నాయి.

02

## చేజేతుల అభ్యర్థిత్వం చేజారిందా !

**మడకశిర మేజర్ న్యూస్**

ఆది నుండి ఈ వ్యవహార శైలితో పార్టీలోని నేతలు ' కులాల మధ్య బ్రిటిష్ సిద్ధాంతం పోకడను అమలు తీరుతో విభజించు పాలించు అన్న సిద్ధాంతాన్ని నమ్మి బలి కావాల్సిన దుస్థితి ఏర్పడిందనేది వినికిడి. ఇది ఇలా ఉండగా గత ఏడు జరిగిన స్థానిక ఎన్నికల్లో సైతం ఇతనికి నేతల సహకారం లేకపోవడంతో తెలుగుదేశం పార్టీ పోటీ నుంచి ఆ పార్టీ అధిష్టానం ఆ దేశంతో ఎన్నికల బరి నుండి తప్పుకున్నప్పటికీ కూడా ఉమ్మడి అనంతపురం జిల్లాలో అగలి, రోళ్ళ మండలాల జడ్పీటీసీ స్థానాలు కోల్పోవడం విదితమే. అంతేకాకుండా ఎమ్మెల్సీ పట్టబద్రుల ఎన్నికల్లో నియోజక వర్గ వ్యాప్తంగా వుంటున్న కీలక నేతలతో సఖ్యతా లోపం కారణంగా ఓటరు నమోదు చేయించడంలో వెనుకబ డడంతో ఆ పార్టీ ఓటమిని చవిచూడాల్సి వుంది. తప్పు మీద తప్పులు పునరావృతం అవుతు రావడం నాయకుల మధ్య అగాధం పెరుగుతు రావడం పార్టీ అవసాన దశకు చేరడంతో అధిష్టానం ఆనాడే నియోజకవర్గంలో స్వామిని తప్పించి వేరే వేరొకరికి అవకాశం

# నగరంలో భారీ అగ్ని ప్రమాదం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

నగరంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసు కుంది. నగరమంతా ప్రశాంతంగా నిద్రపోతున్న సమయంలో ఒక్కసారిగా భారీ అలజడితో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో పెద్ద ఎత్తున అగ్ని జ్వాలలు ఆకాశాన్ని తాకాయి. ఏమి జరిగిందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ ఘటన అనంతపురం నగరం లోని గుత్తి రోడ్డులో ఉన్న ఎన్టిఆర్ మార్గ్‌లోని ఓ పాత టైర్ల షాపులో ఒక్కసారిగా అగ్ని ప్రమాదం

మిగతా 03 ▸▸




## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన కార్యక్రమం పట్టణం నందు ప్రజలలో జాతీయతా భావం పెంపొందించడానికి మరియు సమైక్యతను, సద్భావనను పెంపొందించడానికి తాడిపత్రి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు రోటరీ క్లబ్ నిర్వాహకులు ఆదివారం తెలిపారు.

పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకి జాతీయ గీతాన్ని మైకుల ద్వారా వినిపించడం జరుగుతుందనీ ఆ సమయంలో ప్రజలందరూ ఎక్కడి వారక్కడ నిటారుగా నిలబడి జాతీయ గీతానికి సెల్యూట్ చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించాలనీ. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని సామూహిక జాతీయ గీతాలాపన చేయాలనీ పిలుపునిచ్చారు.

జనవరి 23వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు పట్టణంలోని గాంధీ విగ్రహం సర్కిల్లో ఈ కార్యక్రమం యొక్క ప్రారంభోత్సవ వేడుక జరుగుతుందనీ తెలిపారు. మొదటగా పట్టణంలోని నాలుగు ప్రధాన కూడళ్ళ లో బస్టాండ్ సర్కిల్, ఎల్లనూరు రోడ్డు సర్కిల్, గాంధీ విగ్రహం సర్కిల్, మరియు అశోక్ పిల్లర్ సర్కిళ్ళ ల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామనీ అన్నారు. తదనంతరం మిగతా కూడళ్లలో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరింప చేస్తామని ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పలు శుభకార్యాలకు ఫయాజ్ బాషా



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని అబుల్ కలాం ఆజాద్ ఫంక్షన్ హాల్, ఎస్.వి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన వివాహ , హాఖిక శుభకార్యాలలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకుడు, ఫయాజ్ బాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ బాషా హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా జింకా గురునాథ్ రాయల్ జయంతి

**- గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో జింక గురునాథ్ రాయల్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీనివాస పురంలోని శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమం నందు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి తన స్నేహితులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం అనంతరం వృద్ధులు, ఆశ్రమ నిర్వాహకులు జింక గురునాథ్ రాయల్ పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దెరంగుల మణికంఠ, విజయ్, పవన్ మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## రామ మందిరాన్ని చిత్రీకరించిన ఆదర్శ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆదర్శ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో డిప్లొమా ఫైన్ ఆర్ట్స్ సీనియర్ విద్యార్థులు హేమ, జ్యోతి, విక్రమ్, హర్షవర్ధన్, చిత్రకళ ఉపాధ్యాయుడు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అయోధ్య లోని రామ మందిరాన్ని ఎంతో నైపుణ్యంతో చిత్రీకరించి, అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమంలో సంగీత ఉపాధ్యాయులు అజయ్ కుమార్, డిప్లమా ఫైన్ ఆర్ట్స్ జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా నాయకుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన పార్లమెంటు విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్న కుమార్ అనారోగ్యం ఉండి ఆసుపత్రి మెరుగైన వైద్యం కోసం వెళ్లి వచ్చినందున విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్, కుమారుడు ధర్మతేజ గౌడు కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధైర్య పడకు అండగా నీకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర తొగటవీర క్షత్రియ సంఘం కార్యదర్శిగా తాండ్ర విక్రమ్



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రానికి చెందిన చెందిన తాండ్ర విక్రమ్ ను రాష్ట్ర తొగట వీర క్షత్రియ సంఘానికి యువజన కార్యదర్శిగా ఆదివారం ఎన్నుకున్నారు. రాష్ట్ర ఎన్నికల తొగట వీర క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు పుట్లూరు రామకృష్ణ అరుణ్ బాబు ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు ప్రకటనలు చేశారు. నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు ఇచ్చిన నాయకులకు మా సంఘానికి మనసా వాచా వారికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు వారు తెలిపారు. ఇందులో పలువురు సంఘం వారు పాల్గొన్నారు.

# 2024 లో సీటు కొంప ముంచిందా?

మొదటి పేజీ తరువాయి

కల్పిస్తారన్న ఊహాగానాలు అప్పట్లో జోరుగా హల్చల్ చేశాయి. ఇది ఇలా ఉండగా ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి అక్రమాలు, భూ కబ్జాలు, పాత్రికేయల ఇళ్ల స్థలాలను సైతం అప్పనంగా బినామీల ద్వారా కాజేసి అవినీతి మరకకు ఏ మాత్రం సంబంధం లేని నేతలపై, పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయిస్తూ తనని తాను నిలదొక్కుకోవడానికి పూనుకోవడం దుమారం కు తెర తెరలేపింది. ఈయన అనుసరిస్తున్న తీరు తెన్నులో

నేతలు 'మంచి సల హాదారులుచెప్పేమాటలు కన్నా కేవలం బ్రోకర్లు ' స్వప్రయోజకులుచెంచాగిరిలు పక్కన చేరి భజన చేస్తూ ఆయన పతనానికి నాంది పలకారన్నఆరోపణలున్నాయి. అంతే కాక ఎంపీపీ ' జడ్పిటిసి 'తదితర నామినేటెడ్ పదవుల్లో నియమాకాలు సైతం చేప ట్టేటప్పుడు సమర్ధులను, పార్టీ కోసం పనిచేసిన వారిని ఎంపిక చేసి ఉంటే అది రాజకీయంగా ఉండేది అయితే ఇక్కడే రాజకీయాన్ని వ్యాపార దృక్పథంతో మార్చడం వల్ల ఏ నేత యొక్క ప్రభావం కూడా తిప్పే స్వామికి ఎమ్మెల్యే సీటు చేజారిపోతున్న అండగా నిలవలేకపోయింది. అదీకాక నియోజకవర్గంలో తను తప్ప మరో అభ్యర్థి లేడు అన్న అహంతో వ్యవహరిం చారన్న ఆరోపణలు వుంటు న్నాయి. అంతేకాకుండా అధిష్టానానికి తాను తప్ప మరెవ్వరూ లేరు తానే ఏకైక దిక్కు అని అధిష్టానం దృష్టికి తప్పుడు నివేదికలు తీసుకెళ్లాలా చేయగలిగారని అపవాదం కూడా ఉంది. తప్పుడు నివేదికగా గుర్తించో' అనుమానంతోనో కాని అధిష్టానం తన అంతర్గతంగా నియోజకవర్గంలో సర్వే చేయించి ఎమ్మెల్యేకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. అంతేకాకుండా సామాన్యు నికి అభ్యర్థిత్వాన్ని కట్టబెట్టి శాసనసభకు పంపించగ లమన్న నూతన సంకేతాన్ని అధిష్టానం అందించింది.

పదవులన్నీ డబ్బులుకు అమ్ముడు పోవడం వల్ల ఈ నేత కూడా ఇతని అభ్యర్థిత్వానికి గట్టిగా ప్రయత్నించలేని పరిస్థితి ఏర్పడింది. అంతే కాకుండా రాజకీయ చదరంగంలో తలపండిన మేధావిగా ఖ్యాతి గడించినట మాజీ మంత్రి భూమిని కబ్జా చేయడంతో ఆ నేత ఆ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెల్లి 'రాజకీయ భవిషత్ కు సమాధికి కట్టారని మరో వాదన కూడా వుంది.దీనికి తోడు ఏ కార్యకర్త అయినా నేతైన మరణించినప్పుడు మరణించినప్పుడు బాధిత కుటుంబాలను పరామర్శించే అండగా నిలువ లేకపోవడం తదితర కారణాలతో పాటు దరిద్రున్ని దేవుడు కూడా బాగు చేయలేడన్న సామెత అచ్చుగుద్దినట్లు ఈనేతకు సరిపోతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. వెరసి ఇతని అభ్యర్థిత్వం పట్ల అధిష్టానం ఏనాడో ఇతనీ పట్ల సుముఖత లేకపోవడంతో నేటి పరిస్థితికి దారితీసిందన్న వాదనలు వుంటున్నాయి.

## ఉద్యోగాల భర్తీని గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి జగన్

**ముఖ్యమంత్రి జగన్ ఉరవకొండ పర్యటనను అడ్డుకుంటాం**

**తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతిపక్ష నేత హోదాలో ముఖ్యమంత్రి జగన్ ప్రతి ఏడాది జనవరి లో జాబ్ క్యాలెండర్ వదులుతానని హామీ ఇచ్చి నిరుద్యోగ యువతను నిండా మోసగించారని, ఉద్యోగాల ప్రకటన గాలికి వదిలేసినట్లు టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ప్యారం భరత్, జిల్లా కార్యవర్గ కార్యదర్శి సుధాకర్, తెలుగు యువత నాయకులు మణీ చౌదరి విమర్శించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీఎం జగన్ నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో నిరుద్యోగులను నిండా మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ వదలకుండా నిరుద్యోగులను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏలాంటి ఉపాధి అవకాశాలు లేకపోవడంతో రాష్ట్రంలో 300 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తు చేశారు. జీవో నెంబర్ 117 ను తీసుకొచ్చి పాఠశాలల విలీనం పేరుతో ప్రాథమిక విద్యను సర్వనాశనం చేశారని విమర్శించారు. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కరువై విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి వారిని నిండా ముంచేసారని, ఉరవకొండ పర్యటనకు వచ్చే అర్హత సీఎం జగన్కు లేదని, సమావేశానికి రాకుండా అడ్డుకుం టామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షాహిద్, లక్ష్మీనారాయణ, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15, 16న బూదగవి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలు

**ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన దేవదాయ శాఖ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బూదగవి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలు వచ్చేనెల ఫిబ్రవరి 15, 16 తేదీలలో రెండు రోజుల పాటు జరగనున్నట్లు సమూహ ఆలయ కార్యనిర్వహణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. ఆదివారం బూదగవి సూర్య దేవాలయంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి అంగదాల కృష్ణయ్య ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అంతకుముందు ఆదిత్యుని మూల విగ్రహం వద్ద ఆహ్వాన పత్రికలను ఉంచి అర్చకులు ప్రకాష్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. తదనంతరం గ్రామస్తులతో కలిసి రథసప్తమి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. వేడుకలకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బసవరాజు, గ్రామస్తులు ధనుంజయ, వైస్ సర్పంచ్ ఎర్రి స్వామి, సురేష్, రామాంజనేయులు, తిప్పేస్వామి, శాంతారామ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా**

## మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** అయోధ్యలోని బాలరాముని విగ్రహ ప్రతిష్టాపన మరియు అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం పురస్కరించుకొని రేపు జరపాల్సిన కార్యక్రమాలపై ఉదయం 11గంటలకు శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి ఏపీఐఐసీ చైర్మన్ మరియు రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి మరియు కుల సంఘాల పెద్దలు, పట్టణ ప్రముఖులు, రాయదుర్గం వినాయక ఉత్సవ సమితి అధ్యక్షులు గౌని ప్రతాపరెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ పాలాక్షి రెడ్డి, జింక వసుంధర, గౌని ఉపేంద్ర రెడ్డి, జయంతి సురేష్, రాయదుర్గం కన్వీనర్ అరవ శివప్ప, కౌన్సిలర్ పోరాళ్ళ గోవిందరాజులు, అరె కటిక సంఘం శివకుమార్ తదితరులు హాజరవ్వడం జరిగినది. జనవరి 22వ తేదీ అయోధ్య రామాలయ ప్రారంభోత్సవ సందర్భంగా రాయదుర్గం పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామలా నుండి వందలాది మంది వచ్చి రాముని పూజ ప్రసాదాలు స్వీకరించవలనని తెలిపారు. సాయంత్రం 3 గం.లకు శాంతినగర్ నుండి అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో భజనతో ఊరేగింపుగా బయలుదేరి కనేకల్ రోడ్డు లో ఉన్న జూనియర్ కళాశాల మైదానం వరకు చేరుకొని అక్కడ పూజ, ప్రసాదం ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించడమైనది. మరియు రాయదుర్గం ప్రాంత ప్రజలకు తెలియజేస్తు అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం పురస్కరించుకొని నేడు జూనియర్ కళాశాల మైదానంలో ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేసి చేయడమైందని, అయోధ్యలో జరిగే రాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని లైవ్లో చూసే అవకాశం ఏర్పాటు చేశామని గౌని ప్రతాప్ రెడ్డి, దేవరెడ్డిపల్లి రాజేష్, మద్దిలేటి సత్యనారాయణ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు తెలిపారు.

## అయోధ్య శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శోభయాత్ర

### - జైశ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

### - దేశవ్యాప్తంగా రామయ్య వేడుకలు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా హిందూ సంఘాలు, బిజెపి , ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, ఏబీవీపీ నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ సోమవారం నిర్వహిస్తున్నట్లు జైశ్రీరామ్ భక్త మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్ళముందు అయోధ్య మందిరానికి మా రామయ్య తండ్రీ వస్తున్నాడని అంబరం హద్దులు దాటి దేశం మొత్తం వేడుకలు జరుపుకుంటున్నారు. తాడిపత్రి లో కూడా అయోధ్య రామయ్య సంబరాలు జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నీ ఏర్పాటు చేశాము అన్నారు . సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు యల్లనూరు రోడ్డు వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న చౌడేశ్వరి గుడి నుండి వాల్మీకి సర్కిల్, పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్, అశోక్ పిల్లర్ సర్కిల్ మీదుగా అభయాంజనేయ స్వామి సర్కిల్ మీదుగా మెయిన్ బజార్ గుండా గాంధీ కట్ట వరకు బైక్ ర్యాలీ కొనసాగుతుందనీ. అనంతరం ఆరు గంటలకు వందన డాన్స్ అకాడమీ చే చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి హిందూ బంధువు మరియు రామభక్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఓపెన్ స్కూల్ దరఖాస్తుకు 31 వరకు గడువు..

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపీఓఎస్ఎస్) ద్వారా 2023-24 విద్యా సంవత్సరానికి 10వ తరగతి, ఇంటర్మీడియెట్ కోర్సుల్లో ప్రవేశానికి తత్కాల్ ద్వారా ఈనెల 31 అని డీఈఓ ఆదేశాల మెరకు తాడిపత్రి పట్టణంలోని సూర్య హైస్కూల్ కరస్పాండెంట్ బాబయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.టెన్త్ చేరేందుకు 14 ఏళ్ల వయస్సు,ఇంటర్లో ప్రవేశానికి టెన్త్ పూర్తి చేసి 15 ఏళ్ల వయస్సునిండి ఉండాలని సూచించారు.అభ్య ర్థులు ఈనెల 31వ తేదీ లోపు తత్కాల్ ద్వారా అడ్మిషన్ ఫీజు చెల్లించాలని సూచించారు.అలాగే మరిన్ని వివరాలకు 9866298833 నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## యువత గుండెల్లో ధైర్యం నింపిన వ్యక్తి వాల్మీకి బిఆర్ నాయుడు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ యువతతో జనసేన నాయకులు వాల్మీకి బిఆర్ నాయుడు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బిఆర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉందని, యువత భవిష్యత్తు కోసమే తాను రాజకీయాల్లోకి అడుగు పెట్టాను అని అలాగే యువతకు ఉపాధి కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే జనసేన పార్టీ కులాలకు అతీతంగా పనిచేస్తుందని అందర్నీ కలుపుకొని పోయే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని మరియు యువతకు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. యువత తాము ఎదుర్కొంటున్న సమస్యలను అన్నకు వివరించడం జరిగింది. అలాగే బిఆర్ నాయుడు యువతకు అండగా ఉంటానని భరోసా ఇచ్చి తన వంతు కృషి చేస్తానని చెప్పి యువత గుండెల్లో ధైర్యాన్ని నింపాడు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు మరియు జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేశ్, ఇమ్రాన్, విజయ్, సోము, తదితరులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## బీసీల పల్లకి మోస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలుపించుకుందాం

### అశేష జనవాహిని మధ్య ఆత్మీయ పలకరింపు కార్యక్రమంను నిర్వహించిన మంత్రి ఉషాశ్రీచరణ్, హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంత



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండల పరిధిలోని మావటూరు గ్రామంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు, పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్ నిర్వహిస్తున్న ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జోలదరాశి శాంత పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన బీసీల పల్లకి మోస్తున్న మన ఇండియన్ పొలిటికల్ సూపర్ స్టార్ జననేత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలుపించుకుని ముఖ్యమంత్రి చేసుకుందాం కావున ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండమైన మెజారిటీ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు సీనియర్ నాయకులు పుష్పం సుధాకర్ రెడ్డి, ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు జయశంకర్ రెడ్డి, ఈదులబలాపురం నాగభూషణ్ రెడ్డి, రాంపురం గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ నాగులూర్ బాబు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో భారీ అగ్ని ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

చోటు చేసుకోవడంతో పెద్ద ఎత్తున అగ్ని జ్వాలలు రాజుకున్నాయి. దీంతో సమీపంలో ఉన్న వారు ఒక్కసారిగా పెద్ద కేకలతో భయభ్రాంతులకు గురై తెల్లవారుజామున 5:30 గంటల సమయంలో అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారాన్ని అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సిబ్బంది పెద్ద ఎత్తున మంటలను ఆర్పేందుకు ఎంతో శ్రమించారు. పరిస్థితి ఎంత సేపటికి అదుపులోకి రాకపోవడంతో అనంతపురం కు చెందిన రెండు ఫైర్ ఇంజన్లు, ధర్మవరం తాడపత్రి ప్రాంతాలకు చెందిన రెండు ప్రత్యేకమైన ఫైర్ ఇంజన్ల ద్వారా సంఘటన స్థలంలో చేరుకొని మంటలను 6 గంటల పాటు శ్రమించి అదుపు చేశారు. పాత టైర్ల ఉన్న ప్రాంతంలో ఏదైనా షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకుందాం లేక ఏదైనా సంఘటన సంభవించిందా అనే అనుమానాలు పెద్ద ఎత్తున వ్యక్తం అవుతున్నాయి. ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు రావడంతో పొగ ఆకాశాన్ని అంటుకుంది. ఏమవుతుందో అర్థం కాని పరిస్థితి స్థానిక ప్రజలలో నెలకొంది. తెల్లవారుజామున కావడం ఆదివారం అవడంతో ఎవరు అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పింది. అగ్ని జ్వాలలు కేవలం అక్కడ ఉన్న పాత టైర్ల షాపు పక్కనే ఉన్న గుజిరి షాపుకు మాత్రమే పరిమితమైంది. ఒక్కసారిగా అగ్ని జ్వాలలు కొంచెం ముందుకు వ్యాపించి ఉన్న భారీ నష్టమే జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి వన్ టౌన్ సీఐ రెడ్డప్ప మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. నిర్వాహకుల సమాచారంతో రూ 20 లక్షల వరకు నష్టం వాటిల్లిందని అంచనా వేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు విచారణలో తెలియాల్సి ఉందని తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### శ్రమించిన ఫైర్ సిబ్బంది

అనంతపురం నగరం ఒక్కసారిగా భారీ అగ్ని ప్రమాదంతో ఉలిక్కిపడింది. సమాచారం తెలుసుకున్న జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఏడిఎఫ్ఓ లింగమయ్య ఫైర్ ఆఫీసర్లు రాజు మోహన్ బాబు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పెద్ద ఎత్తున శ్రమించి మంటలను అదుపు చేశారు. మంటలను అదుపు చేసేందుకు ఎక్కడ కూడా స్థలం లేకపోవడం వెనుక నుంచి వచ్చేందుకు ఎలాంటి ఆస్కారం లేకపోవడంతో సిబ్బంది తీవ్ర అవస్థలు పడ్డారు. ఇందుకు సంబంధించి పెద్ద ఎత్తున అగ్నిజ్వాలలో ఉవ్వెత్తి ఎగిసిపడుతుండడంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో 6 గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపు చేశారు. స్థానికంగా ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి వారికి ఎలాంటి ఆపద కలగకుండా సహకరించారు. వారికి ముందస్తు చర్యలను సూచించారు. వారికి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి తమ వంతు సహకారాన్ని అందించారు.

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

నగరంలోని గుత్తి రోడ్డులో పాత టైర్ల షాపులో సంభవించిన అగ్ని ప్రమాదానికి సంబంధించి విషయం తెలుసుకున్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్ సంఘటన స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదానికి గల కారణాలను స్థానికులతో అడిగి



తెలుసుకున్నారు. వారికి ధైర్యాన్ని తెలిపారు. వారికి పూర్తి సహకారాన్ని అందిస్తామని వారు భరోసాను అందించారు. సంఘటన స్థలాన్ని నగర కమిషనర్ మేఘ స్వరూప్, డీఎస్పీ ప్రసాద్ రెడ్డి, సీఐలో రెడ్డప్ప, ప్రతాపరెడ్డి, ధరణి కిషోర్ బాబు లు పర్శిలించారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ చర్యలను చేపట్టారు. ట్రాఫిక్ ను పూర్తిగా నియంత్రించి ప్రమాదాలు జరగకుండా నియంత్రించారు.

### అగ్ని ప్రమాదం పై అనేక అనుమానాలు

పాత టైర్ల షాపులో ఈ ప్రమాదం జరగడానికి ప్రధాన కారణం ఏంటనే అంశం పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ప్రధానంగా ఇంత పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడానికి ఏదైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు

ఇంత పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ప్రధానంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ సంఘటనతో ఉలిక్కిపడిన ప్రజానీకం అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నగరం నడిబొడ్డున ఉన్న ఇలాంటి ప్రాంతంలో ఇంత పెద్ద అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో భవిష్యత్తులో ఇంకా ఎలాంటి ప్రమాదాలను చవిచూడాల్సి వస్తుందోనని భయానికి గురి అవుతున్నారు. ఒకవేళ ప్రాణ నష్టం జరిగి ఉంటే పెద్ద ఎత్తున ఆహాకారాలు మొదలయ్యేవని వారు ఆవేదన చెందుతున్నారు. పిల్లాపాపలతో బతుకుతున్న తమకు దినదిన గండంగా బ్రతకాల్సిన పరిస్థితి నెలకొందని వారు కన్నీటి పర్యంతమవుతున్నారు. నగరం నడిబొడ్డున ఇలాంటి ప్రమాదకరమైన వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఎలా ఇస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో ప్రమాదం జరిగి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. స్థానికంగా ఉన్న భాష అనే డ్రైవర్ ఈ ప్రమాదం కారణంగా తమ ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైందని లోపలికి వెళ్తేనే దుర్వాసన వస్తుందని, ప్రస్తుతం ఇక్కడ నివసించేందుకు కూడా ఆమోదయోగ్యంగా లేదని కన్నీటి పర్యంతమయ్యారు. దీనికి సంబంధించి అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవడం లేదంటూ వాపోయారు. ఊరి బయట నిర్వహించాల్సిన ఇలాంటి పెద్ద పెద్ద కారా?నాలను ప్రజలు నివసించే ప్రాంతాలలో ఏర్పాటు చేయడంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మంటలు కాస్త పక్కనే ఉన్న పెద్ద గుజిరి లో వ్యాపించి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో అని ఊహించుకుంటేనే తమ జీవనం భయానకంగా ఉంటుందని వారు భయపడుతున్నారు. ఇలాంటి వ్యవహారాలను అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తే మరింత ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వీటిని వెంటనే తొలగించాలని కోరుతున్నారు. వీటికి సంబంధించి సమగ్ర పూర్తి స్థాయి విచారణ జరపాలని కోరుతున్నారు.

## బెలుగుప్పలో నేడు శ్రీ సీతారాముల కళ్యాణం

### సీతారాముల మూలవిరాట్ కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఊరేగింపు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అయోధ్యనగరంలోని శ్రీరాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని మండల కేంద్రమైన బెలుగుప్ప శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో నేడు సోమవారం శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం, స్వామి వారి మూలవిరాట్ కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నేడు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు సీతారాముల మూలవిరాట్ లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు. 9 గంటల నుంచి 10 గంటల వరకు శ్రీ సీతారాముల కళ్యాణం, 11 గంటలకు సీతారాముల కళ్యాణ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ లో ఉంచి భజనలతో ఊరేగింపు కార్యక్రమం, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. కావున గ్రామంలోని ప్రజలందరూ శ్రీ సీతారాముల అభిషేకం, ప్రత్యేక పూజలు, కళ్యాణోత్సవ, ఊరేగింపు కార్యక్రమాలలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.


## బహిరంగ ప్రకటన

నా క్లయింట్ **బి.హైమావతి** భర్త బి.జయప్రకాశ్, డి.నెం. 1-187, ముట్టాల గ్రామం, ఆత్మకూరు మండలం, అనంతపురం జిల్లా వారి నుండి డి.సౌమ్య W/o కె.సతీష్, D.No. 1-147 పెరవలి గ్రామం, శింగనమల మండలం, అనంతపురం జిల్లా అనువారు మా క్లయింట్ వద్ద నుండి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుటకు అగ్రిమెంటు చేయించుకొన్నారు. కావున ఈ క్రింది షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు కాని, అగ్రిమెంట్లు కాని, తనఖాలుగాని ఉన్నచో మా కక్షిదారునికి గాని మరియు సెల్ నెంబరుకు (9490787636) గాని లేక మా ఆఫీసు జగన్ అయ్యంగార్, అడ్వకేట్, డి.నెం.8-401, కోర్టు రోడ్, అనంతపురము - 515001 నందు కాని 10 రోజులలోపు తెలుపవలెను. మా కక్షిదారురాలు షెడ్యూలు దాఖలా ఆస్తిని కొన్న తరువాత ఎటువంటి సివిల్ మరియు ఎటువంటి తగాదాలకు సంబంధం ఉండనేరాదు అని తెలుపడమైనది.

**షెడ్యూలు**

అనంతపురం R.D., అనంతపురం రూరల్ S.R.D. చేరిన ఆత్మకూరు మండలం, గొరిదిండ్ల గ్రామ పొలం, ముట్టాల గ్రామ పంచాయతి ఏరియాలోని ఆస్తి వివరం.

**దస్తావేజు నెంబరు:** 16368/2022, 16369/2022

| బాబు వివరం | S.No. | A.C. | A.C. | H.S. | Khata No. |
|---|---|---|---|---|---|
| సర్కారు ఖుష్కి | 41-2 | 12.81పైకి | 11.81 | 4.783 | 2471 |

**చెక్కుబంది: తూర్పు:** రస్తా, **దక్షిణం:** ఇదే సర్వే నెంబరులోని జమీను, **పడమర:** జయప్రకాశ్ గారి జమీను, **ఉత్తరం:** ఇదే సర్వే నెంబరులోని జమీను. ఈ మధ్యగల 11 ఎకరముల ఎనభై సెంట్ల భూమి.

**A.జగన్,** అడ్వకేట్, అనంతపురము

# 'బీసీ'లంతా ఏకమౌదాం

## - మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుత్తి, మేజర్ న్యూస్ :** బిసిలంతా ఏకమై వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని గుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ ఆర్ జితేంద్ర గౌడ్ అన్నారు. పట్టణంలోని గుత్తి ఆర్ యస్ వసుధ పంక్షన్ హల్ నందు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆధ్యక్షతన జయహెూ బిసి సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుత్తి గుంతకల్లు పామిడి మండలా నుండి నాయకులు కార్యకర్తలు బారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి బిసి లను ఆడుగు ఆడుగునా అణిచివేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ అరచాకపాలనకు ఎంతో మంది బీసీలు బలయైనారన్నారు. అంతేకాకుండా అనేక మంది బిసి నాయకుల కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయించారని ద్వజమెత్తారు. అదేవిధంగా స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత టీడీపీ కే దక్కుతుందన్నారు. అధికారంలో బిసీలను బాగసామ్యులను చేసి అ వర్గం ఆభ్యన్నత కోసం ఎన్టీఆర్ చంద్రబాబు పాటుపడ్డారని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం బీసీలంతా నడుం బిగించి ముందుకు కదలాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు హరినాధ్ గౌడ్, కేసి హరి, రాష్ట్ర బిసి సెల్ ఆదికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్, ధర్మతేజ గౌడ్.పట్టణ మండల కన్వీనర్ రవిశంకర్ గౌడ్ బర్థివలి మాజీ యంపిపి వీరభంద్రయ్య, శ్రీనివాసయాధవ్, పెద్దొడ్డి, గోవర్ధన్ గౌడ్, సుధీర్ గౌడ్ పల్లా సాంబశివ యాధవ్, కొత్తపేట సూరి, గోవిందు కేశవనాయుడుతో పాటు గుత్తి పామిడి గుంతకల్లు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలి...

## ఎలాంటి లోటుపాట్లు ఉండరాదు

## - జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్ గార్గ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఈ నెల 23 న ( రేపు మంగళవారం ) వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో భాగంగా పాల్గొనే సభకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అధికారులతో కలిసి పరిశీలించారు. పట్టణ శివారు అనంతపురం బళ్లారి జాతీయ రహదారి భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఏర్పాటు చేస్తున్న సభాస్థలిని శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి తో కలిసి పరిశీలించారు. ప్రధాన వెన్యూ వద్ద డయాస్, గ్యాలరీలు, ఎల్ఈడి సిస్టం ఏర్పాటు పక్కాగా ఉండాలన్నారు. గ్యాలరీలలోకి ప్రజలు ఎలా రావాలి అన్న ప్రణాళిక పకడ్బందీగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. హెలీ ప్యాడ్ నుంచి సభాస్థలి కి కాన్వాయ్ వెళ్లేటప్పుడు ఇలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలన్నారు. వాహన రాకపోకలు జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభాస్థలి, పార్కింగ్, హెలి ప్యాడ్, వీఐపీ పార్కింగ్ వద్ద శానిటేషన్ నిర్వహించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు కలిసి సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా భోజన ఏర్పాట్లు, తాగునీటి వసతి పక్కాగా ఉండాలని సూచించారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద పటిష్ట బందోబస్తుకు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు తావు లేకుండా ఏర్పాట్లను పక్కాగా చేపట్టి సభను విజయవంతం చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంత నగరపాలక సమస్త కమిషనర్ మేఘ స్వరూప్, ఆర్డీవోలు వి. శ్రీనివాసులు రెడ్డి, రాణి సుస్మిత, గుంతకల్ డిఎస్పి నర్సింగప్ప, ఉరవకొండ తాసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో అమృతరాజ్, పంచాయతీ రాజ్ ఎస్ ఈ భాగ్యరాజ్, ఈ ఈ చంద్రశేఖర్, డి. ఈ అరుణ్ కుమార్, సంబంధిత అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జై శ్రీరామ్...

మొదటి పేజీ తరువాయి

## గురుదేవ్ మాటలతో ఆశ్చర్యానికి గురైన హైకోర్టు న్యాయమూర్తులు



75 సంవత్సరాల వయస్సు గల గొప్ప గురుదేవ్ పుట్టుకతోనే అంధుడు. పాఠశాలలో ప్రతి గ్రేడ్‌లో 99% మార్కులకు తక్కువ రాలేదు. ఆయన 230 పుస్తకాలు రాశారు. శ్రీ రామ జన్మభూమి కేసులో శ్రీరాముడు ఇక్కడే జన్మిం చాడని నిరూపించేందుకు హైకోర్టు లో 441 సాక్ష్యాలను ఇచ్చాడు. అతను ఇచ్చిన 441 సాక్ష్యాధా రాలలో 437 కోర్టు అంగీకరించింది. ఆ దివ్యపురుషుని పేరు జగద్గురువులు శ్రీరామభద్రాచార్యులు.

300 మంది న్యాయవాదులతో నిండిన కోర్టులో, ప్రత్యర్థి న్యాయవాది గురుదేవ్‌ను నిశ్శబ్దం చేయడానికి మరియు కలవరపెట్టడానికి ఎటువంటి రాయిని వదిలి పెట్టలేదు. రామచరిత్ మానస్‌లో రామ జన్మభూమి ప్రస్తావన ఏమైనా ఉందా అని అడిగారు. అప్పుడు గురుదేవ్ శ్రీ రామభద్రాచార్యజీ శ్రీ రామజన్మభూమి ప్రస్తావన ఉన్న సెయింట్ తులసీదాస్ యొక్క చాపాయిని వివరించారు. ఆ తర్వాత లాయర్ శ్రీరాముడు ఇక్కడే పుట్టాడనడానికి వేదాల్లో ఉన్న ఆధారాలు ఏంటని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా శ్రీరామభద్రాచార్యజీ అథర్వవేదంలోని రెండవ మంత్రం దశమ కాండ 31వ అనువాదంలో నిదర్శనమ ని చెప్పారు. అది విని ముస్లిం జడ్జి అయిన జడ్జి బెంచ్, "సార్, మీరు దివ్యమైన ఆత్మ" అన్నారు.




రాముడు పుట్టలేదని సోనియాగాంధీ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన ప్పుడు, శ్రీ రాంభద్రాచార్యజీ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కి "మీ గురుగ్రంథ సాహిబ్‌లో రాముడి పేరు 5600 సార్లు ప్రస్తావించబడింది" అని రాశారు. ఇదంతా ప్రముఖ టీవీ ఛానల్ శ్రీ రామభద్రాచార్యజీ చెప్పారు.

జర్నలిస్ట్ సుధీర్ చౌదరి ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కళ్లు లేని ఈ మహాత్ముడికి ఇంత సమాచారం ఎలా తెలుస్తుందో సామాన్యులెవరూ అర్థం చేసుకోలేరు. నిజానికి అవి ఏదో దైవిక శక్తిని ఊహిస్తున్న అవతారాలు. వారిని కంటికి రెప్పలా అనడం కూడా సరికాదు. ఎందుకంటే ఒకసారి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ "నేను మీ దర్శనాన్ని ఏర్పాటు చేయగలను" అని ఆయనతో చెప్పారు. అప్పుడు ఈ సన్యాసి మహాత్ముడు "నాకు ప్రపంచాన్ని చూడాలని లేదు" అని సమాధానమిచ్చాడు. నేను అంధుడిని కాను అని ఇంటర్వ్యూలో చెప్పాడు. నేను అంధుడిని అనే రాయితీని ఎప్పుడూ తీసుకోలేదు. నేను శ్రీరాముడిని చాలా దగ్గరగా చూస్తాను. అటువంటి పవిత్రమైన, అద్భుతమైన ప్రతిస్పందన, రామభక్తుడికి యావత్ భారతం నమస్కారం చేశారు.



### ఎవరీ కేకే నాయర్?

కేకే నాయర్ అనే వ్యక్తి కేరళ రాష్ట్రానికి చెందిన వ్యక్తి. 1907లో జన్మించారు. ఇంగ్లాండ్ వెళ్లి బారిష్టర్ చదువు చదివి ఇండియన్ సివిల్ సర్వీసెస్ ( ఐసిఎస్ ) మెజిస్ట్రేట్ గా నియమించబడ్డాడు. ఉత్తరప్రదేశ్ లోని ఫజియాబాద్ అధికారిగా ఆయన సేవలు అందించారు. ఆయన ఐసిఎస్ సర్వీస్ ఉద్యోగిగా సేవలందిస్తున్న సమయంలో శ్రీరాముని ప్రతిరూపం కనిపించిందని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. ఆ సమయంలో ఆయన కీలకంగా వ్యవహరించారు.





# బంజర భూములకు.. సాగునీరు అందిస్తా

- బీడు భూములలో.. బంగారు సిరులు కురిపిస్తాం
- పుట్టపర్తి నియోజకవర్గాన్ని మరో కోనసీమగా మారుస్తా
- వైయస్సార్ రైతు సంకల్ప విజయయాత్రలో ఎమ్మెల్యే దుద్దుకుంట

**అమడగూరు, మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో బీడు భూము లను కృష్ణా జిల్లాల ద్వారా నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో 193 చెరువులకు నీరు నింపిబంజర భూము ల్లో బంగారు సిరులు కురిపించే విధంగా కృషి చేస్తానని పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివా రం మండలంలోని వైయస్సార్ రైతు విజయ సంకల్పయాత్ర మూడవరోజు రైతు లు, వ్యవసాయ కూలీ లు, కార్మికులు, మహి ళలు,ప్రజలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కి సంఘీభావం తెలి పారు. తొలుత మలక వారి పల్లి ఎగవతాం డ, దిగుతాండ, మలక వారిపల్లి, తుమ్మల గ్రామాల మధ్య, అశేష జన సందోహం మధ్య పాదయాత్ర కొనసా గింది. తుమ్మల గ్రామ పంచాయతీ పరిధి లోని అన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రకు భారీ గా తరలిరావడం విశేషం. తుమ్మలలో జరిగిన భారీ బహిరంగ సభలో పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రజలను దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి పుట్టపర్తి నియోజకవర్గం లోని 193 చెరువులకు నీరు నింపి, తద్వారా ఈ ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తానని అప్పటి ప్రతిపక్షనేత హెూదాలో తన సుదీర్ఘ పాదయాత్రలో మాటి చ్చారని, ఆ మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి జగనన్న పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాలో ఉన్న 193 చెరువులకు జీవో నెంబర్ 36 ద్వారా దాదాపు 832 కోట్లు నిధులు మంజూరు చేసిన ఘన త ఒక జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు. రాబోయే రోజుల్లో సుజల స్రవం తి ద్వారా193 చెరువు లకు నీరు నింపేందుకు జగనన్న, శ్రీధర్ అన్న గట్టిగా పని పని చేస్తా రన్నారు. ఈ ప్రాంతం ఒకప్పుడు కరువు కాటకాలతో నిత్యం ప్రజల అల్లాడే వారిని, త్రాగునీటి కోసం కూడా చాలా ఇబ్బంది పడిన పరిస్థితులు ఉన్నాయన్నారు. అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాం తాన్ని ఏనాడు పట్టిం చుకోని పాపం పోలేద న్నారు. చంద్రబాబు, కరువు కవల పిల్లలు ఉన్నారు. రాబోయే రోజుల్లో చాలామంది, చాలా పార్టీలు అబద్ధ పు హామీలతో ముందు కు వస్తారని అలాంటి పార్టీలకు తగిన బుద్ధి చెప్తారని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం కొత్తపేట, సద్దుల వాండ్లపల్లి, వెంకట్ నారాయణ పల్లి, కొట్టువారిపల్లి, ఎర్రగొండ వారి పల్లి, గువ్వలపల్లి, మామిడి మాకులపల్లి, గుండు వారి పల్లి, ఆమడ గూరు మీదుగా దాదా పు 16 కిలోమీటర్లు పాదయాత్ర కొనసా గింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి కవితా శివ శంకర్ రెడ్డి, వైఎస్సా ర్సీపీ మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, వైయస్సార్సీపి మహి ళా విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశాయి భారతి రెడ్డి, సర్పం చులు లక్ష్మీనరసమ్మ, ఆదినారాయణ, మోహన్ రెడ్డి, సురేం దర్ రెడ్డి, షబ్బీర్, శంకర, ఎంపీటీసీలు లక్ష్మీపతి, నాగరాజు, సురేందర్ రెడ్డి, పెద్దప య్య, శ్రీరాములు, సింగల్ విండో అధ్య క్షులు సూర్యనారా యణ రెడ్డి, బొట్టు స్వామి, మండల సచివాలయ కన్వీనర్ జయప్ప, మండల బూత్ కమిటీ కన్వీనర్ రంగారెడ్డి, లక్ష్మీనారా యణ, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నారా లోకేష్ ను కలిసిన డా.పత్తి హిమబిందు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విజయవాడ లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అనంతపురం పార్లమెంట్ టీడీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు కలిసి, వారికి



ముందస్తుగా పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు.

## సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే
# బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ
### - మాజీ మంత్రి కాలవ



రాయదుర్గం టౌన్ న్యూస్ : సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ,రాయదుర్గం జనసేన ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం రాయదుర్గం పట్టణం లోని 31,32వార్డులో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోని ప్రజలకు వివరిస్తూ "బాబు షురిటి - భవిష్యత్తు గ్యారెంటీ" పాంప్లెట్ల ను పంపిణీ చేశారు. ప్రతి ఇంట ప్రజలు చిరునవ్వులతో మాజి మంత్రి కాలువకు నీరా జనాలు పలికారు. వార్డు ప్రజలు వార్డులో ఉన్న సమస్యలను కాలువకు వివరించారు. టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి రాగానే వార్డు లోని ప్రతి సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలను అక్రమాలను అన్యాయాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ గతంలో చేసిన అభివృద్ధి సంక్షేమాలను వివరించారు.

## పుట్టపర్తి 3వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపల్ మూడో వార్డ్ లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా టిడిపి పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాలతో మన భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా బీసీలకు రక్షణ చట్టం తెచ్చేది టీడీపీ అధినేత చంద్రబాబు తోనే సాధ్యమని ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. టిడిపి విడుదల చేసిన మినీ మేనిఫేస్టో లోని అంశాలపై ప్రజల్లో చైతన్యం చేసేందుకు ప్రజలకు వివరిస్తూ, రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని పార్టీ సభ్యుల తో కలిసి ప్రజలకు అవగాహన కల్పిస్తు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దయాల ఉమాపతి, ఆరో వార్డు ఇంచార్జ్ బేకరీ నాయుడు, మేకల ఈశ్వర్, చెన్నప్ప, వెంకటరాముడు, రమణ, ఈశ్వరప్ప తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో రాగినాట్లు...రైతులకు అగచాట్లు
### - వేళాపాళ లేని కరెంటు కోతలు - ఇబ్బందులు పడుతున్న రైతులు

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ళ మండలం లో వేళా పాళ లేని కరెంట్ కోతలతో రైతులు విదిలేని పరిస్థితుల్లో రాత్రి వేళల్లో రాగి నాట్లు వేస్తున్న దృశ్యం శనివారం రాత్రి మీడియా కంట పడి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిలో భాగంగానే మండలంలో త్రీ ఫేజ్ కరెంట్ ఎప్పుడస్తదో ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితి ఉంది. దింతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు.కాగా రైతులు మోటర్ల వద్దనే రాత్రిపూట పడిగాపుం ఉంటున్నారు.తీవ్ర మైన కరెంటు కోతతో రొళ్ల మండల పరిధిలోని దొమ్మరహట్టి సమీపంలో గల శివ బాలయోగి నగర్ కు చెందిన శ్యామ్ రాజ్ అను రైతు రాగి పైరు నాటడానికి కరెంటు కోసం వేచి చూశాడు. ఎంతసేపు వేచి చూసిన పగటి కరెంటు రాకపోవడంతో రాత్రిపూట మరి మేల్కొని శనివారం రాత్రి కూలీలను తీసుకువచ్చి తను పొలంలో రాగి పైరు నాటాడు. ఇది ఇలా ఉంటే 9 గంటల ఉచిత విద్యుత్ అంటూ గొప్పలకు పోయిన సర్కార్ కోతలతో రైతులను మభ్యపెడుతోం ది. విద్యుత్ సంస్థలు టైమింగ్స్ లేకుండా త్రీఫేజ్ కరెంట్ సప్లై చేస్తున్నాయి. కరెంట్ వస్తే నీటితో తమ పంటలను తడపడానికి పొలాల దగ్గరే రైతులు పడిగాపులు కాస్తున్నారు. జనవరిలోనే ఇలా అయితే మార్చి, ఏప్రిల్లో పరిస్థితి ఏంటో అర్థం కావట్లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రొళ్ల మండల వ్యాప్తంగా ఈసారి వ్యవసాయ బావులు, బోర్లు, చెరువుల్లో నీళ్ల ఉండడంతో రైతులు రొళ్ల మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున పంటలు సాగు చేశారు. వేలలాది ఎకరాల్లో రాగి, వరి, వక్క, మిర్చి, కూరగాయలు వేశారు. కానీ విద్యుత్ సబ్ స్టేషన్ వారు పొద్దటి పూట త్రీఫేజ్ కరెంట్ రోజుకు 2 నుంచి 3 గంటలకే పరిమితం చేశాయి. గడిచిన నాలుగు వారాలుగా నీళ్ల పారిస్తున్నా రెండెకరాలలు కూడా తడవలేదని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. రాత్రిపూట పంటకు నీరు పెట్టడానికి పోదామంటే టైమింగ్స్ ఏంటో తెల్వక వెళ్లలేని పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు.ఏ టైంలో వస్తుందో ఏ టైంలో పోతదోతెలియక పంటలను కాపాడుకోవడానికి రైతులు తిప్పలు పడ్తున్నారు. మిగితా పనులు అన్నీ బంద్ పెట్టి బావులు, బోర్ల దగ్గరే ఉంటున్నారు. సర్కారు పొద్దున కరెంట్ ఇచ్చినా ఏ టైంలో ఇస్తున్నామో చెప్తే తాము ఆ టైంలోనే నీళ్ల పారించుకొని మిగితా సమయంలో వేరే పనులు చేసుకుంటామని రైతులు వేడుకుంటున్నారు.



# రానున్న ఎన్నికల్లో టీడీపీదే విజయం

**- నియోజక వర్గంలో మనదే గెలుపు**
**- కందికుంట సమ క్షంలో 50 కుటుంబాలు చేరిక**
**- కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవబోతోందని, అలాగే కదిరి నియోజక వర్గంలో టిడిపి దే గెలుపు అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని వడ్డేపల్లి నందు వైసిపికి చెందిన 50 కుటుంబాల వారు ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం సర్వ నాశనమే ఆరోపిం చారు. ప్రజలపై మోయ లేని పన్నులు, ఛార్జీల భారం మోపారన్నారు. మద్యపాన నిషేధం అని చెప్పి మద్యం షాపులను విరివిగా పెంచి పేదల కుటుంబాలను నాశనం చేస్తున్నారన్నారు. ప్రజలు ఆలోచించు కోవాల్సిన సమయం వచ్చిందన్నారు. రాష్ట్రం సర్వనాశనం టో పాటు ఈ ఐదేళ్లలో ప్రజలు ఎన్ని ఇబ్బం దులు పడ్డారో వారికే స్పష్టంగా తెలుసన్నారు. పన్నులు, ఛార్జీల పేరుతో ప్రజల రక్తాన్ని పీల్చిన ప్రభుత్వం ఇది అని మండిపడ్డారు. పండు గలు వస్తే గత టీడీపీ హయాంలో పేదలకు కానుకులను అందించే వారని.. కానీ ఇప్పుడు పండుగలు వస్తే పస్తులుండాల్సిన పరిస్థితి వచ్చింద న్నారు. సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు, రంజాన్ తోఫా ఏమ య్యాయని ప్రశ్నిం చారు. మద్యపాన నిషేధం చేస్తామని ఊదరగొట్టిన జగన్ అధికారంలోకి వచ్చాక మద్యం అమ్మకాలను మరింత విస్తృతం చేయడమే కాకుండా నాసిరకం మద్యంతో మందుబాబుల ప్రాణాలు తీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ పాలనలో ఒక్కసారి కూడా విద్యు త్ ఛార్జీలు పెంచలే దని.. కానీ ఈ ఐదేళ్లలో ఆర్టీసీ ఛార్జీలు పెంచా రు.. కరెంట్ ఛార్జీలు ఇష్టానుసారం పెంచా రన్నారు. చివరకు చెత్తపై కూడా పన్ను వేసిన చెత్త ముఖ్య మంత్రిగా జగన్ చరిత్రలో నిలిచార న్నారు. నాలుగేళ్ల పాటు సంవృద్ధిగా వర్షాలు కురిసినా.. వ్యవసాయానికి నీరు అందించలేని అస మర్థపాలన ఇది అని వ్యాఖ్యానించారు. నేటికీ ఉపాధి కోసం బయట ఊళ్లకు వెళ్లి బతకాల్సి వస్తోంద న్నారు. వైసీపీ పాలన లో ఇలా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. ఎమ్మెల్యేలు మాత్రం భూక బ్జాలు, దందాలు చేస్తూ కోట్లు గడిస్తున్నారని విమర్శించారు. రాజకీయాల్లో నమ్మిన వారికే మోసం చేస్తూ జగన్ చివరకు చెల్లికి కూడా అన్యాయం చేశారన్నారు. విలువలు లేని వ్యక్తులు రాజ కీయాలకు అనర్హులన్నారు. నీతి, నిజాయతీతో రాజకీయాలు చేసే వ్యక్తులు కావాలని, అది చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. వైసీపీ అవలంభిస్తున్న విధానాలు గమనించి.. ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతోనే చంద్రబాబు పోరాడుతు న్నారన్నారు. చంద్ర బాబు వస్తేనే అభివృద్ధి, సంక్షేమ సాధ్యమని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సండే రవిశంకర్, చంద్రశేఖర్, కే.పి.అంజనప్ప నాయుడు, వంక మద్ది నరసింహులు, ఉమేష్ యాదవ్, విజయ్, రామంజులు నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీకి డోల రాజారెడ్డి దంపతులు గుడ్ బై

**-కాంగ్రెస్ పార్టీలో చేరికకు రంగం సిద్ధం?**
**- మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డితో మంతనాలు**
**-వైసీపీలో గుర్తింపు లేకపోవడమే కారణం**



ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముసలం మొదలైందా? అందుకు ఇటీవల జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఇది నిజమేనన్నది ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యే తీరుకు వ్యతిరేకంగా పలువురు ప్రముఖులు గళం విప్పేందుకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు తాజా పరిస్థితులు ద్వారా తెలుస్తోంది. ఇంతవరకు ఆ ప్రజా ప్రతినిధిని ఎదిరించలేక అనిగిమనిగి ఉన్న కొందరు అధికార పార్టీకి చెందిన వ్యక్తులు ఎన్నికల సమీపిస్తుండడంతో వారి స్వరంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. పార్టీలు కష్టపడి పనిచేసిన తగిన గుర్తింపు ఇవ్వకపోగా హేళనగా వివరించడం పట్ల పలువురు జీర్ణించుకోలేకపోతున్నారు. నియోజకవర్గ వ్యాపితంగా ప్రజాప్రతినిధి తీరుపై ఒక్కొక్కరు తమ అక్కసును వెలగక్కేందుకు సిద్ధమయ్యారు. ప్రజా ప్రతినిధికి అత్యంత సన్నిహితంగా ఉన్న పట్టణానికి చెందిన చేనేత ప్రముఖుడు సందా రాఘవ ఇటీవలే తన వార్డులోకి వచ్చిన టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ను కలిసి చర్చించారు. త్వరలో రాఘవ టిడిపి తీర్థం పుచ్చుకోవడానికి సన్నద్ధ మైనట్లు తెలుస్తోంది. తాజాగా వైసిపి నాయకులు డోలా రాజారెడ్డి ఆయన సతీమణి కౌన్సిలర్ ఓబులమ్మ వైఎస్ఆర్ పార్టీకి, గుడ్ బై చెప్పేందుకు సన్నద్ధమయ్యారు. శనివారం ఇప్పటికే మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డిని కలిసి మంతనాలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. అసలు విషయాన్ని ముందే గ్రహించిన ప్రజాప్రతినిధి డోల రాజారెడ్డి నీ అవార్డు ఇంచార్జ్ బాధ్యత నుంచి తప్పించి జడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి కి అప్పగించినట్లు తెలుస్తోంది. ఇది జీర్ణించుకోలేని రాజారెడ్డి ఎమ్మెల్యే తీరుపై రగిలిపోతున్నట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో తమ అనుచరులతో చర్చించి పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. ఇంకా పట్టణాలు చెందిన పలువురు చేనేతలు ఇతర ప్రముఖులు సైతం తెలుగుదేశం పార్టీతో టచ్ లోకి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఫిబ్రవరి నుంచి ధర్మవరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పడం లేదన్నది నియోజకవర్గ ప్రజల నుంచి వ్యక్తం అవుతోంది. బత్తలపల్లి మండలానికి చెందిన వైసిపి చెందిన ప్రముఖ నాయకుడు సైతం ఎమ్మెల్యే పై తీవ్ర అసం తృప్తితో రగిలిపోతున్నట్లు సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తోంది. బీసీ వర్గానికి చెందిన ఆ వ్యక్తి ప్రస్తుతం రాష్ట్ర స్థాయి నాయకునిగా ఉన్నారు. ఎంపీ టికెట్ ఇప్పి స్తానని ఆశ చూపుతూ ఎన్నికల్లో తమ గడుపు కుంటూ మొండి చేయి చూపుతూ బీసీలను అణగదొక్కుతున్నారంటూ తన సన్నిధిలో వద్ద తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంకా తాడి మర్రి, ముదిగుబ్బ మండలాల్లో కూడా భారీగా ప్రజాప్రతినిపై వ్యతిరేక తతో ఉన్నట్లు సమాచారం.

### భవిష్యత్తులో మరింత గడ్డు పరిస్థితి...

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీలో అసంతృప్తి రాగాలు తారాస్థాయికి చేరుకునే పరిస్థితి ధర్మవరం నియోజకవర్గానికి కూడా తాకింది. నియోజకవర్గంలో తన మాటే చెల్లుబాటు అవుతుందని, ఎదురే ఉండదని భావించిన ప్రజాప్రతినిధునికి ఇక రాబోయే రోజుల్లో అడుగడుగున అడ్డంకులు అవరోధాలు ఎదుర్కోక తప్పడం లేదు. పార్టీలో నాయకుల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తూ చిన్న చూపు చూస్తున్నారు అన్న విమర్శలు ఆ పార్టీ వ్యక్తుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఇన్నాళ్లు అణిగి మెనికి ఉన్న శ్రేణులు ఒక్కొక్కరు స్వరం పెంచుతూ పార్టీపై వ్యతిరేకత వ్యక్తం చేస్తుండడంతో ఉక్కిరి బిక్కిరి అయ్యే పరిస్థితి ఆ ప్రజాప్రతినిధునికి ఎదురవుతోంది. ఎన్నికల సమీపించే నాటికి వ్యతిరేకత మరింత తారాస్థాయికి చేరే పరిస్థితి కూడా ఏర్పడక మానదు. పట్టణానికి చెందిన పలువురు చేనేత ప్రముఖులు ఇప్పటికే మోహం చాటేసినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు భయపడి నోరు మెదపని వ్యక్తుల సైతం తమ సన్నిధిలో వద్ద తమ అసంతృప్తిని ఆక్రోసాన్ని తాము పడిన అవమానాలను తలుచుకుంటూ ప్రతీకారం కోసం ఎదురుచూస్తున్నామంటూ సన్నితుల వద్ద వాపోతున్నట్లు తెలుస్తోంది.

## నేడు కొత్త సమన్వయకర్త పరిచయ కార్యక్రమం..

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గానికి కొత్త సమన్వయకర్తగా నియమితులైన వీరాంజనేయులు పరిచయ కార్యక్రమం నేడు అనంతపురం నగరంలోని కేటీఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఏపీ విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహా య్య , అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శంకర నారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారనీ, కావున పార్టీ కార్యకర్తలు తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# ముగిసిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్...

రామగిరి మేజర్ న్యూస్: సంక్రాంతి పర్వదినాన ప్రారంభమైన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది .ఈ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ రామగిరి మండలంలోని పరిటాల రవీంద్ర ఇండోర్ స్టేడియంలో గత వారం రోజుల నుంచి నిర్వహించడం జరిగింది. ఈ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కు అనూహ్యస్పందన లభించింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పోటీ దారులు పాల్గొని టోర్నమెంట్ను ఆసక్తికరంగా మార్చారు. టోర్నమెంట్కు హాజరైన అభ్యర్థులకు తాగునీరును సరఫరా చేయడం జరిగింది. అలాగే ఈ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. మొదటి బహుమతి రామగిరి టీంకు 7,116 రూపాయలు అందజేసినట్టు టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ టీం అనిల్, విజయ్, అరవింద్, ఇస్మాయిల్ తెలిపారు. అలాగే రెండవ స్థానంలో నిలిచిన అభ్యర్థులకు 3,116 రూపాయలు అందజేయడం జరిగింది.



# ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్ షిప్ కు ముగ్గురు బాలికలు ఎంపిక

శింగనమల మేజర్ న్యూస్ : నేషనల్ మీన్స్ కమ్ మెరీట్ స్కాలర్ షిప్ స్కీమ్ 2023 పరీక్షలలో మండల కేంద్రంలో ముగ్గురు బాలికలు అర్హత సాధించినట్లు జెడ్పీహెచ్ ఎస్ హెచ్ఎం సుజాతమ్మ తెలియజేశారు. సింగనమల మండల కేంద్రానికి చెందిన భూమ సాయి శ్రీ,డి.నిహారిక, పత్తి సింధూజ అర్హత సాధించినట్లు ఆమె తెలియజేశారు. వీరు ముగ్గురు ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ పోటీ పరీక్షల ద్వారా స్కాలర్షిప్ మంజూరు అయినట్లు తెలియజేశారు.




# కాషాయంగా మారిన బత్తలపల్లి

బత్తలపల్లి మేజర్ న్యూస్: అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్ట సందర్భాన్ని పురస్కరించుకొని బత్తలపల్లి మండలంలో గల రామాయణం నందు నేడు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు జక్కంపూడి సత్యనారాయణ తెలిపారు. బత్తలపల్లి వీధుల్లో కాషాయ జండాలను విశ్వహిందూ పరిషత్ సభ్యులు కొమ్మినేని వెంకటేష్, సంఘాల సూరి, ఓబుల నాయుడు, రంగానాయుడు తదితరు లు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సీతారాముల వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



# దీక్షా శిబిరంలో లెనిన్ వర్ధంతి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: సమ సమాజస్థాపనకు, సోషలిస్టు విధా నాలను ప్రపంచానికి చాటి, భారతదేశ స్వతంత్ర సమరంలో ఎందరో యువకి శోరాలకు నిలచి అఖండ సోవియట్ యూ నియన్ ఏర్పాటుకు కృషిచేసిన కామ్రేడ్ లెనిన్ విధానాలు నేటికీ శిరోధార్యమని సిఐటియు నాయకులు ఆదివారం స్థానిక అంగన్వాడీ నిరాహా రదీక్ష కేంద్రంలో నిర్వ హించిన లెనిన్ వర్ధంతి సందర్భంగా పేర్కొ న్నారు. పోరాడితే పోయేది ఏముంది బానిస సంకెళ్లు తప్ప.. అన్న నినాదంతో కార్మిక లోకానికి జీవం పోసి, వారి హక్కుల సాధనకు పోరాట స్ఫూర్తి నింపారన్నారు. సుమా రు 40 రోజులుగా తమ న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాడుతున్న అంగ న్వాడీలు లెనిన్ స్ఫూర్తితో మరింత పట్టుదలతో ఆందోళ నలు చేపట్టి తమ సమస్యలు పరిష్క రించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సిఐటియు నాయకులు ఆటో పెద్దన్న, బండల వెంకటేష్, బాబు, రజియా ఇందుమతి అంగన్వాడీ కార్య కర్తలు ఆయాలు పాల్గొన్నారు.



# మిత్రుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత

చెన్నై కొత్తపల్లి: (మేజర్ న్యూస్ ): మేడాపురం గ్రామంలో గత 20 రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై తలారి రమేష్ మృతి చెందిన విషయం విధితమే ఈ విషయం తెలుసుకుని స్పందించిన అలనాటి పూర్వపు విద్యార్థులు ఆదివారం మేడాపురంలోని మిత్రుడి ఇంటికి వెళ్లి సేకరించి నగదును భార్య రామాంజి నమ్మకు అందజేయడం జరిగింది ఇంటికి పెద్ద దిక్కు అయిన రమేష్ మృతి చెందడంతో ఆకుటుంబము దిక్కులేని దయింది కుటుంబ జీవనం బ్రతుకు భారమైంది దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదన గురయ్యారు మృతుడికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు అయితే 1994 - 95 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి విరాళాలను సేకరించి మేడా పురంలోని రమేష్ ఇంటికి వెళ్లి భార్య రామాంజి నమ్మను పరామర్శించారు అనంతరం వారు సేకరించిన 60 వేల రూపాయలు నగదును మిత్రుడి భార్యకు అందజేశారు తోటి మిత్రులు స్పందించి తమకు తోచిన మేరకు ఆర్థిక చేయూతను అందించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



# 60కుటుంబాలు వైఎస్ఆర్సిపిలో చేరిక : ఎమ్మెల్యే కేతిరెడ్డి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎనిమిదవ వార్డు కేశవ్ నగర్ కౌన్సిలర్ బ్రహ్మయ్య వార్డ్ ఇంచార్జ్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే స్వగృహంలో 60 కుటుంబాలు టిడిపి నుంచి వైఎస్ఆర్సిపి లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కుటుంబాల వారందరికీ కూడా పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగ తించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు తో నేడు 60 కుటుంబాలు చేరడం నిజంగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో ఉపయోగ పడుతూ అభివృద్ధి బాటలో ముందడుగు వేసిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్సిపి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించేందుకు నేడు వైఎస్ఆర్సిపి లో చేరిన 60 కుటుంబాల వారు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. చేనేతలకు ప్రతి సంవత్సరము 24 వేల రూపాయలు చొప్పున 5 సంవత్సరాల పాటు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని అభివృ ద్ధి బాటలో నడిపించడం జరిగిందని, మరోసారి ముఖ్యమంత్రిని ఆశీస్సులు అందజే యాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవ్ నగర్ వైఎస్ఆర్సిపి నాయకులు, పాల్గొన్నారు.

# 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమం

రొద్దం, మేజర్ న్యూస్ : రొద్దం మండలం లోచర్ల, భూచర్ల గ్రామపంచాయతీలలో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమంను గ్రామ సర్పంచులు గంగాధర్, సోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఈ ఓ ఆర్ డి కేశవరెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్, మండల వైద్యాధికారులు భాగ్యలక్ష్మి, డాక్టర్ భాగ్యలక్ష్మి సూపర్వైజర్ అనురాధ, ఐకెపి ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయశాఖ అధికారులు గ్రామ పంచాయతీ సెక్రటరీలు గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సంకల్ప యాత్రను గ్రామాలలో నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ సమావేశంలో ప్రతి ప్రతి ఒక్కరూ ఆయా సంబంధిత శాఖల ద్వారా తెలియజేసే సంక్షేమ పథకాలను తెలుసుకొని వాటిని లబ్ధి పొందాలని కోరారు. బిజెపి మండలాధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ యొక్క గొప్ప సంకల్పంతో యువతను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు ఉన్నటువంటి ప్రజలందరికీ కూడా కేంద్ర ప్రభుత్వం నేరుగా వారికి లబ్ధి చేకూరా విధంగా తగు ఏర్పాట్లను చేస్తున్నది ఈ యొక్క కేంద్ర పథకాలను వారు పొంది భారతదేశ అన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని గ్రామీణ ప్రజలందరూ కూడా ఆర్థిక సామాజిక శోభలంబన జీవితాన్ని అనుభవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోచర్ల గ్రామ ప్రజలు బూచర్ల గ్రామ ప్రజలు బిజెపి నాయకులు మహదేవ తొగుట రవిశంకర్ రాజు ప్రకాష్ రవి మోహన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన - వాసవి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కాయగూరల మార్కెట్ వీధిలోగల వాసవి హాస్పిటల్లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన రావడం జరిగిందని హాస్పిటల్ వ్యవస్థాపకులు, చైర్మన్ కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సప్తగిరి హాస్పిటల్ బెంగళూరు వారి సహాయ సహకారంతో ఉచిత గుండె జబ్బులు, న్యూరో సర్జరీ, కిడ్నీ స్టోన్, క్యాన్సర్ శిబిరముగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి 342 మంది రోగులు రావడం జరిగిందని, వీరందరికీ వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఎంపికైన 84 మంది వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో గుండె ఆపరేషన్లు 34, నరాల ఆపరేషన్లు 23, కిడ్నీల ఆపరేషన్లు 27 మంది కలరని తెలిపారు. సప్తగిరి హాస్పిటల్ వైద్యులు అభిషేక్, అదిరాజ్, లిఖిత్ లు రోగులకు వైద్య చికిత్సలను అందించారు. ఈ శిబిరంలో ఉచితంగా బీపీ, ఈసీజీ, స్కానింగ్ కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో గుండె సంబంధిత, మూత్రపిండా, నరాల సంబంధిత సమస్యలపై రోగులు అధికంగా పాల్గొనడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచితంగా బస్సు సౌకర్యం, మందులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి హాస్పిటల్ కార్యనిర్వాహకులు రాజేష్, మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణ ఉత్సవ వేడుకలు

## - శ్రీరామ భజన మందిర నిర్వాహకులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని తేరు బజారులో గల వాసవి కళ్యాణ మండపం (కొత్త సత్రంలో) ఆదివారం శ్రీరామ భజన మందిరం ఆధ్వర్యంలో ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు శ్రీనాథ్ శర్మ వేద మంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ, కళ్యాణోత్సవ వేడుకలను, సాంప్రదాయ పద్ధతిలో భక్తాదులు నడుమ నిర్వహించారు. తొలుత ఉత్సవ విగ్రహాలను కు ప్రత్యేక పూజలు వనర్చిన తర్వాత, వివిధ పూలలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శ్రీరామ భజన మందిర నిర్వాహకులు దేవతా కృష్ణమూర్తి, కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు, జయంతి ప్రసాద్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఈ గోదా రంగనాయకుల కళ్యాణోత్సవ వేడుకలను ఘనంగా దాతలతో పాటు దేవత కుటుంబ సభ్యులచే నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం 700 మంది భక్తాదులకు సత్రంలోనే అన్నదాన కార్యక్రమాన్ని కూడా వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భజన మందిరం సభ్యులు, అత్యధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.



## బీజేపీకి గుడ్‌బై చెప్పిన వజ్ర భాస్కర్‌రెడ్డి



కదిరి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా మాజీ అధ్యక్షులు వజ్ర భాస్కర్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు ఆదివారం తెలిపారు. రాజీనామా లేఖను బీజేపీ కార్యాలయానికి పంపడం జరిగింద న్నారు. పార్టీలోని కొంత మంది వ్యక్తుల కారణంగా బీజేపీ పార్టీకి అధికారికంగా గుడ్‌బై చెప్పానన్నారు. తాను బీజేపీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీని రాష్ట్రంలో అత్యున్నత స్థాయికి చేర్చ డం జరిగిందన్నారు. కొంత మంది పార్టీలోని వ్యక్తులు పార్టీ పురోగతిని అడ్డుకోవడం జరిగిందని, పార్టీ అధిష్టానంకు జరుగుతున్న అవరోధాలు, నష్టంపై ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తనకు పీఎంఓ కార్యాలయం నుంచి ఫోన్ వచ్చిన సందర్బంలో వారికి ఈ విషయాలను తెలియజేసి నట్లు తెలిపారు. నిరంతర సవాళ్లతోనే తాను పార్టీకి రాజీమానా చేయడానికి కారణమై నట్లు తెలిపారు. కాగా త్వరలోనే వజ్ర భాస్కర్‌రెడ్డి వైఎస్‌ఆర్‌సీపీలో చేరనున్నట్లు సమాచారం.

## షిర్డీసాయి ఆలయంలో విశేష కార్యక్రమాల ఏర్పాటు



మడకశిర మేజర్ న్యూస్ : హైందవ సాంప్రదాయం ఉట్టిపడేలా సోమవారం అయోధ్యలో శ్రీరాములవారి ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ షిరిడి సాయి ఆలయంలో విశేష కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.శ్రీ రాముల వారి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పురష్కరించుకొని మడకశిర పట్టణంలో ఆధ్యాత్మిక కేంద్రంగా పరిర పరిడ విల్లుతు వస్తున్న షిరిడి సాయి ఆలయంలో సోమవారం వేకువ జామున 5.00 గంటలకు ఎస్‌పివై ఎస్ఎస్ యోగ సమితి ఆధ్వర్యములో శ్రీ హనుమాన్ నమస్కారాలు, శ్రీ విష్ణు నమస్కరాలు, అగ్నిహోత్రము ఆలయ కమిటినేతృత్వంలోనిర్వహించ నున్నారు. అనంతరం ఉదయము 8.00. గంటల నుండి రాత్రి 8 గంటలు దాదాపుగా 12 గంటలసేపు శ్రీరామ భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ నేపథంలోని ఈ నేపథ్యం లోనే ఉదయం 9.00 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, అష్టోత్తర పూజ, మహా మంగళ హారతి జరుప నున్నారు. అదేవిధంగా అయోధ్య శ్రీరాములవారి ప్రతిష్టాపన సమయం లో స్థానిక షిరిడీ ఆలయంలో శ్రీ రాములవారి చిత్రపటం కు మంగళకర వాయిద్యాలతో, బజనలతో ప్రాకారోత్సవం , పూజ, మంగళ హారతి, అన్న సంతర్పణను ఏర్పాటు చేశారు.సాయంత్రం 6.30 నిమిషాలకు సామూహికంగా 5 రకాల పిండిలతో చేసిన దీపాలతో హారతులు ఇచ్చే కార్యక్రమం చేపట్టనున్నారు. వీటితో పాటు సాయంత్రం 7.00 గంటలకు శ్రీరాముల వారి మహా హోమము జరేపేందుకు సర్వంసిద్ధం చేసిననేపథ్యంలో సకల భక్తజనులు సకాలంలో హజరై విశేష పూజా కార్యక్రమలలో పాల్గోని శ్రీరామచంద్రమూర్తి అనుగ్రహ ఆశీర్వాదం పొందాలన్నారు.

## హత్యాయత్నంకు పాల్పడిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కలికిరిలో దళిత కుటుంబాలపై ప్రయ త్నం అవినాష్ రెడ్డి, ఆయన అనుచరులపై అట్రాసిటీ కేసు నమో దు చేసి కఠినంగా శిక్షిం చాలని మాల మహా నాడు జిల్లా నాయ కులు కొప్పుల రామ చంద్ర పిచిలి రామ చంద్ర ఓ ప్రకటనలో ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్న ప్రభు త్వం స్పందించడం లేదని వాపోయారు. దళితులపై దాడికించిన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని కలికిరి పోలీస్ స్టేషన్ల మీద ఫిర్యాదు చేయడం జరిగింద న్నారు. అలాగే నాలుగు సంవత్సరా లుగా జైల్లో మగ్గుతున్న కోడి కత్తి శీను సైతం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు ఆమ రణ నిరాహార దీక్ష చేస్తుంటె ప్రభుత్వం, పోలీసులు కలిసి దీక్షను భగ్నం చేశారని వాపోయారు.

## నేడు అన్నదాన కార్యక్రమం

తనకల్లు,మేజర్ న్యూస్ : అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక బ్యాంకు వీధిలో గల రామాలయము, బూడిద గడ్డ వీధిలో గల రామాలయాలలో ప్రత్యేక పూజలు భజనలు స్వామి వారి ఊరేగింపు నిర్వహిం చడం జరుగు తున్నదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సంద ర్భంగా పారిశ్రామిక వేత్త ఎంజీ రెడ్డి ఆధ్వ ర్యంలో ఉదయం 10 గంటల నుండి రెండు రామాలయాల వద్ద అన్నదాన కార్యక్ర మము నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా ఎంజిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగాఎదురు చూస్తు న్న మన భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం తో యావత్ ప్రపంచమే పండుగల జరుపుకుం టున్నారని, మనమం దరము కూడా ఈ రాముని విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జరుపుకో వాలని తెలిపారు.

## అపరా చెరువు గ్రామంలో శ్రీరాముని విగ్రహ పునప్రతిష్ట



బత్తలపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని అపరా చెరువు గ్రామం నందు ఆదివారం శ్రీ సీతారాముల విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున నుండి హోమం, పూర్ణాహుతి విశిష్ట కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నదాన కార్యక్రమంను నందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా యోగివేమన జయంతి ఉత్సవాలు

హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురంలో రెడ్డి జేఏసి కమిటీ, శ్రీ ప్రబోధానంద స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ యోగివేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని తెలుగు తల్లి విగ్రహం నుండి బెంగళూరు రోడ్డులోని వేమన విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి చరిత్ర, సంస్కృతి ,సాహిత్యాలలో విశిష్టమైన స్థానం కలిగిన మహనీయుడు యోగివేమన, వేమన జయంతి ఉత్సవాల సందర్భంగా ఆ ప్రజా కవి సంఘ, సంస్కరణను, సాహితీ సేవను స్మరించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి, గుడ్డంపల్లి వేణు రెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి,




వైఎస్‌ఆర్సిపి నాయకురాలు మధుమతి రెడ్డి, కొండూరు వేణుగోపాల్ రెడ్డి,నరసింహారెడ్డి మదన గోపాల్ రెడ్డి, పరమేష్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి , సుబ్బిరెడ్డి, రాజారెడ్డి, డాక్టర్ అశోక్ రెడ్డి, తిమ్మ రెడ్డి శ్రీ ప్రబోధానంద స్వామి ట్రస్ట్ హిందూపురం కమిటీ ప్రెసిడెంట్ శీన, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మూర్ఛరోగం ప్రాణాంతకం కాదు

కదిరి, మేజర్ న్యూస్ : మూర్ఛ రోగం ప్రాణాం తకం కాదని, వారు ఒంటరిగా ప్రయాణం చేయకుండా నిప్పు , జలాశయాలకు దూ రంగా ఉంటూ క్రమ శిక్షణతో మాత్రలు మింగితే తప్పక నయ మవుతుందని ప్రముఖ నరాల వైద్యులు విజయవాడకు చెందిన డాక్టర్ గోపాలం శివ నారాయణ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోమియో జన విజ్ఞాన వేదిక కదిరి శాఖ తన రెగ్యులర్ మూర్ఛ రోగ వైద్య శిబిరం నిర్వహించింది. వైద్య శిబిరానికి ఆయ న హాజరై రోగులకు చికిత్స అందించారు. వైద్య శిబిరానికి 80 మంది మూర్ఛ రోగులు హాజరయ్యారు. నాలుగు నెలలకు సరిపడా మాత్రలను నామ మాత్ర ధరలకే అందించారు. తదుపరి వైద్య శిబిరం మే 19వ తేదీన జరుగుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బి నర్సారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో



డాక్టర్ మహ బూబ్ బాషా, వ్య వసాయ శాస్త్ర వేత్త డాక్టర్ రమే ష్, కొండారెడ్డి పాల్గొన్నారు.

## ఇద్దరు మట్కా బీటర్లు అరెస్ట్

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మదూడి గ్రామంలో మట్క పట్టీలు రాస్తున్న మదూ డి గ్రామానికి చెందిన వీరేష్, శ్రీనివాస్ రెడ్డిలను పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్పై లావణ్య తెలిపారు. మరో ఇద్దరూ కరి దాసన పల్లి కి చెందిన ముద్దప్ప మరియు మధుడి గ్రామానికి చెందిన వాలంటీర్ గోపీలు పరారీలో ఉన్నరని వారిని కూడా త్వరలో పట్టుకొని అరెస్టు చేస్తామని ఎస్పై లావణ్య తెలిపారు. పట్టుబడిన ఇద్దరి నుంచి సుమారు 7000 రూపాయలు నగదు తో పాటు మట్కా చీటీలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు. గ్రామంలో ఎవరైనా మట్కా, పేకాట జూదం, అక్రమ ఇసుక రవాణా, కర్ణాటక మద్యం విక్రయాలు చేస్తుంటే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచబడనని ఎస్ఐ లావణ్య తెలిపారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లావణ్య హెచ్చరించారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : జనసేన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం నగరం లోని ఎన్టీఆర్ మార్గ్ రోడ్డులో ఉన్న గుజిరి షాప్ లో ఆదివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విష యం తెలుసుకున్న అనంతపురము జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి సి వరుణ్ వెంటనే బాధితులను పరామర్శించి సంఘటనకు గల కారణాలను తెలుసుకోవాలని జనసేన నగర అధ్యక్షులు బాబురావుకు సూచించారు. ఆదివారం ఉదయం జనసేన నగర అధ్యక్షులు బాబురావు, జిల్లా సహాయ కార్యదర్శి అవుకు విజయకుమార్, నాయకులు పవనిజం రాజు లు ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించారు. గుజిరి షాపు యజమాని లలిత ను పరామర్శించి, మీకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ అగ్నిప్రమాదం వల్ల దాదాపు రూ.80 లక్షల వరకు నష్టం సంభవించిందని ఆమె వాపోయారు. జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు మాట్లాడుతూ..ప్రభుత్వం మాన వత దృక్పథంతో బాధి తులకు పరిహారం చెల్లిం చి ఆదుకోవాలని కోరారు.



## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి..

### – జడ్పిటిసి తిరుమల సేవేనాయక్..



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమం, అభి వృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు, కేంద్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని ఆదివారం మండల పరిధిలోని సానేవారిపల్లెలో నిర్వ హించిన భారత్ సంక ల్పయాత్ర కార్యక్రమంలో జడ్పీటీసీ తిరుమల సేవే నాయక్ తెలిపారు. ఈ సంద ర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు సంక్షేమ పథకాలను అందరి వారు దరఖాస్తు చేసు కోవాలని కోరారు. ప్రజా సంక్షేమం, గ్రామల అభివృద్ధికి, నిరుపేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, చేతి వృ త్తుల వారు జీవనో పాధికి, చేతివృత్తుల వారి నైపుణ్యాన్ని పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాల గురించి ఎంపీడీవో కవిరాజ్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తు న్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరూ తమ జీవన ప్రమాణాలను పెంచుకో వాలని సానివారిపల్లి సర్పంచ్ శ్రీదేవి శ్రీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మలక వేమల సర్పంచ్ వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

## పావగడ ఎమ్మెల్యేను సన్మానించిన వడ్డెర సంఘం నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్రం పావగడ ఎమ్మెల్యే హెచ్ వి వెంకటేష్ ను ఆదివారం జిల్లా వడ్డెర సంఘ నాయకులు మర్యాదపూర్వ కంగా కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యేను వడ్డెర జాతీయ ఉపాధ్యక్షుడు పల్లపు జయచంద్ర మోహన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మల్లెల జయరాం మల్లెల జయరాంలు పూల మాలలు సన్మానించారు.

## టిడ్కో గృహాలకు మోక్షం ఎప్పుడో?

### – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని 14వ డివిజన్ లో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఆదివారం మహిళలతో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు సమస్యల ను తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ స్థానిక డివిజన్ లో నివాసముండే జాఫర్ మెహిద్దిన్ సాబిరాబి దంపతులు టిడ్కో గృహాలకై 25వేళ రూపాయలు చెల్లించి ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి దగ్గరకి స్థానిక కార్పొరేటర్ అబుసాలెం దగ్గరకు పలుమార్లు తిరిగిన స్పందించలేదని అందుకు వీరు తమవద్ద వారి గోడును వెలిబుచ్చుకుంటు మేము నగరంలో ప్రస్తుతం ఉన్న ధరలలో ఇళ్ళకి బాడుగలు కట్టలేకున్నామని మాకు ఆత్మహత్యలే శరణ్యమని వాపోయారాన్నరని అంటూ.. గత ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో ఈ వైకాపా ప్రభుత్వం టిడ్కో గృహాలను నిరుపేద ప్రజలకు పంపిణీ చేయకుండా జగనన్న గృహాల పేరుతో మరో మోసానికి తెర తీశారని అయినప్పటికీ ఈ ప్రభుత్వం సమయం ముగుస్తున్న ఇప్పటికీ ఎవి పూర్తి చేయక ప్రజలను మభ్య పెట్టారని.. వీటితోపాటు ఇక్కడ మంచినీటికి అరకొర పైపు లైను లు వేసి నీటి సరఫరాను ఇప్పటి వరకు వీరికి అందించలేదన్నారు. ప్రజలు ఈవిషయాలన్ని గ్రహించి జనసేన టీడీపీ పార్టీలకు ఓటు వేసి ప్రజా ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని వెంటనే టిడ్కో గృహాల పంపినితో పాటు పలు ప్రజా సమస్యల ను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి

**– మావటూరు క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి ఉషాశ్రీచరణ్, హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంతజ**

పెనుకొండ, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండల పరిధిలోని మావటూరు గ్రామం లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు, పెనుకొండ నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్, హిందూపురం పార్లమెంటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జోలదరాశి శాంత హజరై టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన పెనుకొండ జట్టు విజేతలకు మరియు మావటూరు జట్టుకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ యువతకు క్రీడలు శారీరిక మానసిక సామర్థ్యం నైపుణ్యాలను మెరుగుపరచు కోవడానికి దోహదపడతాయి కావున యువత క్రీడల్లో రాణించాలన్నారు. గెలుపు ఓటములను సమా నంగా స్వీకరించి క్రీడల ద్వారా గొప్పస్థాయికి ఎదిగిన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరు పోటీతత్వాన్ని పెంపొందించుకొని జీవితంలో ఉన్నత



మైన స్థాయికి ఎదిగి మంచిపేరు తీసుకురావాల న్నారు. ప్రతి రోజు వీలుకల్పించుని క్రీడల కోసం కొంత సమయాన్ని కోటాయించి మన ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టురు శ్రీరాములు సీనియర్ నాయకులు పుష్పం సుధాకర్ రెడ్డి ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి సీనియర్ నాయకులు జయశంకర్ రెడ్డి ఈదుల బలాపురం నాగభూషణ్ రెడ్డి రాంపురం గోపాల్ రెడ్డి మండల కన్వీనర్ నాగులూర్ బాబు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# మతంను చూసి కాదు.. అభ్యర్థిని చూసి ఓటు వేయండి

**– తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ – 22వార్డులో కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరిక – తెదేపాలోకి కొనసాగుతున్న చేరికల పర్వం**

**కదిరి, మేజర్‌న్యూస్ :** వచ్చే ఎన్నికలలో మన కదిరి బాగుండాలని, అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఓటు వేయండని, మతం, కులంను చూసి కాకుండా పార్టీని, అభ్యర్థిని చూసి ఓటు వేయాలని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 22 వార్డుకు చెందిన కర్నల్ రిహాన్‌తో పాటు పలువురు తెదేపాలోకి చేరారు. ఈ సందర్భంగానే ఏర్పాటు చేసిన సమావేశంలో తెదేపా అభ్యర్థి కందికుంట, యువ నాయకులు పవన్‌కు మార్‌రెడ్డిలు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడు తూ కరోనా సమయంలో మానవత్వం ప్రతి ఒక్కరిలో నూ వచ్చిందని, గత ఎన్నికలలో గెలుపొందని ఆ ఎమ్మెల్యే, ఆయన ఆస్పత్రిలో ఒక్క కరోనా పెషెంట్ ఎక్కడా చేర్చుకోలేదని, ఆ ఎమ్మెల్యేలో మానవత్వం లేదన్నారు. అభివృద్ది అంటే వారి సంపాదన అని, అభివృద్ధి చేస్తామని చెబుతారని, కానీ వారు మాత్రమే బాగు పడ్డారని ఆరోపించారు. ఓ నాయకుడు మతం పేరు చెప్పి ఎమ్మెల్యేగా గెలుపొంది, ఆపై పార్టీ మారి అందరిని మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికలలో ఓటుకు రూ. 2వేలు ఇచ్చేందుకు రెఢీ అవుతున్నారని, మీకు ఉన్న ఓటు హక్కును అమ్ముకోవద్దని తెలిపారు. మనం వేసే ఓటుతోనే మన అభివృద్ధి, అందుకే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నా రు. ఒకసారి తాను ఏమరుపాటు కారణంగా పార్టీ ఓడిపోయిందని, పార్టీలోకి చేరిన వారు సమయాన్ని వృధా చేయవద్దని, పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. వార్డులోని నాయకులు, కార్యకర్తలంతా



కలిసి పార్టీ గెలుపుకోసం పనిచేయాలన్నారు. ఈ సారి మీరంతా చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలుపునకు కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్యేగా బోర్డులు వేసుకొని తిరగడం కాదు.. మీ ఎమ్మెల్యేగా, మీలో ఒక్కడిగా ఉండి, కష్ట సుఖాలలో పంచు కోవాలని కోరుకొంటున్నట్లు తెలిపారు. తాను కూడా మీ ఒక్కడిని అని భావించి, వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలన్నారు. నాయకులు, కార్యకర్తలంతా, పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా విజయమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. 22వార్డుకు పిలిచి, పార్టీలోకి చేరిన వారిందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అనంతరం యువ నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కందికుంట వెంకటప్రసాద్ 20 సంవత్సరాలుగా మీకు అందుబాటులో ఉన్నాడు.. పిలిస్తే పలికే నాయకుడు కందికుంట. అలాంటి నాయకుడిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సమావేశంలో పట్టణాధ్య క్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ అల్పాముస్తఫా, టిడిపి నాయకులు ఫారుక్, ఇతర నాయకులు పాల్గొన్నారు. అలాగే కదిరి రూరల్ మండలంలోని పట్నం గ్రామానికి చెందిన నాయకులు, గాండ్లపెంట మండలం వేపరాలకు చెందిన వారు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెదేపాలోకి చేరారు. కాగా ఎన్నికల సమయం దగ్గపడుతండగా..తెలుగుదేశం పార్టీలోకి వలసలు పరంపర కొనసాగుతున్నాయి. దీనితో నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి పార్టీ మరింత బలోపేతమవుతోందని నాయకులు పేర్కొంటున్నారు.



# ఆదరించండి. అందలం ఎక్కించండి

**– వైకాపా నియోజక వర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప**

మడకశిర మేజర్ న్యూస్ : అధిష్టానం నాపై నమ్మకం వుంచి నియోజక వర్గ సమన్వయకర్త గా నియమం చి ఎన్నికల బరిలోకి పంపింది, ఆదరించి .. ఒక్క అవకాశం ఇచ్చి అందలం ఎక్కించం డంటూ నేతలందరిని కూడగట్టు కొని క్షేత్ర స్థాయిలో గల్లి బాట పట్టారు ఈరలక్కప్ప . దీంతో మడకశిర నియోజకవర్గ సమన్వ యకర్త ఈరలకప్ప ప్రచారంలో దూకుడు పెంచి గత రెండు రోజులుగా ప్రతి మండల స్థాయి నేతలను, గ్రామీణ స్థాయి కార్యకర్తలను కలుస్తూ తనకు అండగా ఉండాలని ఆశీస్సులు అందించాలని ప్రతి ఒక్కరిని కోరుతు ప్రచార హెూరెత్తిస్తు న్నారు. పట్టణంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి స్వగృహంలో మండల స్థాయి కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు ఎంపీటీసీలు నేతలు పాల్గొన్నారు. నియోజకవర్గం ఇంచార్జ్ ఈరలకప్పను స్థానిక నేతలకు కార్యకర్తలకు రవి శేఖర్ రెడ్డి పరిచయం చేసి వైకాపా గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు కార్యకర్తలు గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దళారులను దరి చేర్చుకొని కార్యకర్తలు నేతలను వదిలివేసిన విధంగా తమను వదిలివేయరు కదా అని పలువురు కార్యకర్తలు ప్రశ్నించగా అందుకు ఈరలక్కప్ప సమాధానం ఇస్తూ సామాన్యుడైన నాకు మీరందరూ అండగా ఉం డండి మీ అందరి కష్టంలో నేను పాలుపంచుకుంటానని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బుల్ల సముద్రం సర్పంచ్ సత్యనారాయణ, మణూరు సర్పంచ్ తిమ్మారెడ్డి, సి కోటిగికేపల్లి సర్పంచ్ అనిల్ చత్రం ఎంపీటీసీ హనుమంతరాయప్ప కౌన్సిలర్ దాసప్ప పాల్గొన్నారు

## నేడు అయోధ్యలో..

# శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ట

**– మండల వ్యాప్తంగా రామాలయాల్లో ప్రత్యేక పూజలు**

లేపాక్షి మేజర్ న్యూస్:– అయోధ్య రామాలయం లో శ్రీ రాము ల వారి విగ్రహ ప్రతిష్ట నేడు జరుగుతున్న శుభసదర్భంగా లేపాక్షి మండల వ్యాప్తంగా రామాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పులమతి గ్రామంలో శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయా నికి బక్తదుల దాదాపు రూ 2,50000 సహకారం తో శ్రీ సీత సమేత రామ,లక్ష్మణ,ఆంజనేయ స్వాముల నూతన ఉత్సవ విగ్రహాలు ఆదివారం నాడు తీసుకురావడం జరిగింది తీసుకురావడం. ఈ ఉత్సవ విగ్రహాలకు సోమవారం నాడు అయోధ్య లో శ్రీ రామ ప్రతిష్ట పురస్కరించుకొని ప్రాణ ప్రతిష్ట చేసి అభిషేకాలు,అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, మేళతాళలతో వేదమంత్రాలతో ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీరామ భక్తులు,



హిందూ బంధువులు, ప్రజలందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పి.సడ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ భక్తుడు టీ.తిమ్మయ్య తన వంతు కానుకగా రూ 50వేల రూపాయలు ఇచ్చారన్నారు. అదేవిధంగా పి.సడ్లపల్లి, కల్లూరు ,ఎం. వెంకటాపురం వివిధ గ్రామాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

# ధర్మవరం కవికి అవార్డు కైవసం

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఇటీవల హైదరాబాద్ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో శ్రీ శ్రీ కళావేదిక వారు 127వ జాతీయ శతాధిక కవి సమ్మేళమును నిర్వహించారు. ఇందులో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన యువ కవి దోరనాల గురు కాశీ విశ్వనాథ్ పాల్గొని 'తన కవిత్వంలో సరియైన నాయకున్ని ఎన్నుకో' అన్న కవితలో తన ప్రతిభను చాటి అందర్నీ ముగ్ధుల్ని చేశారు. ఈ సందర్భంగా గురు కాశీ విశ్వనాథ్ కి శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ ప్రతాప్ ఘనంగా సన్మానిస్తూ శ్రీశ్రీ కళావేదిక అవార్డును అందజేశారు.

## సీఎం సభకు యువత తరలిరావాలి

### వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం జిలాన్ బాషా



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైసిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉరవకొండ నియోజకవర్గం లో మంగళవారం చేపడుతున్న వైఎస్సార్ ఆసరా సభకు మద్దతుగా విద్యార్థులు. యువత పెద్ద ఎత్తున తరలి రావాలని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం జిలాన్ బాషా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలోని అనంతపురం జాతీయ రహదారి సమీపంలో భారత్ పెట్రోల్ బంక్ పక్కన వైఎస్సార్ ఆసరా సభను ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా రాజకీయలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు మంచి కోరే ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాబోయే తరానికి సీఎం ఆదర్శం కాబట్టి మంగళవారం నిర్వహించే వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు. డ్వాక్రా మహిళలు. విద్యార్థులు యువత తరలివచ్చి సీఎం జగన్ కు మద్దతు గా ఉండాలని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యం.జిలాన్ బాషా మీడియా ద్వారా ప్రజలకు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి

### - మోకాళ్ళతో నడుస్తూ నిరసన తెలుపుతున్న రైతులు, రీలర్లు



**రొళ్ల, మేజర్ న్యూస్ :** పట్టు గూళ్ళు అమ్మిన, కనుగోలు చేసిన రైతులు, రీలర్లకు ప్రభుత్వం నుండి రావలసిన ఇన్సెంటివ్ కోసం ఐదు రోజుల నుంచి చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం హిందూపూరం పట్టణం లో జగన్ ప్రభుత్వ మొండి వైఖరి నశించాలంటూ రైతులు, రీలర్లు పట్టణంలోని మెయిన్ రోడ్డులో మోకాళ్ళ మీద నడుస్తూ ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.నాలుగు సంవత్సరాలనుండి బకాయి పడిన ఇన్సెంటివ్ ను వెంటనే ప్రభుత్వం స్పందించి విడుదల చేసి రైతులు, రిలార్లను ఆదుకోవాలని నీరసనలో డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మడకశిర, హిందూపూరం, పెనుకొండ నియోజకవర్గాల నుండి రైతులు పాల్గొని వినూత్న రీతిలో తమ నిరసన తెలిపారు.

## తొగటవీర క్షత్రియ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం

### రాజకీయంగా కుల సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్దాం

### జిల్లా అధ్యక్షులు మోడం వీరాంజనేయ ప్రసాద్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తొగటవీర క్షత్రియులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన పార్టీలకే తమ మద్దతును పలకాలని అందుకు తమ వంతుగా కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తొగట వీర క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు మోడెం వీరాంజనేయ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ధర్మవరం పట్టణంలోని తొగట వీర క్షత్రియ పంటమగునందు వీరాంజనేయ ప్రసాద్ అధ్యక్షతన తొగట వీర క్షత్రియ మహిళా కమిటీ యూజర్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ సంఘాన్ని అన్ని విధాలుగా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా పటిష్టంగా సంఘాన్ని పటిష్ట పరుస్తామని ఆయన పేర్కొన్నారు. సంఘానికి ఏ విధమైన సహాయ సహకారాలను రాజకీయాలకతీతంగాఅందివ్వడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఆయన హామీ ఇచ్చారు. రాజకీయ పార్టీలు కూడా తమ సంఘానికి సరైన గుర్తింపు ఇచ్చి రాజకీయ ఎదుగుదలకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొగట వీర క్షత్రియులు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఉన్నారని అని పేర్కొన్నారు. మనందరం ఏకతాటి పైన ఉంటే ఆ రాజకీయ పార్టీలే మనల్ని గుర్తించే పరిస్థితి వస్తుందన్నారు. మహిళా అధ్యక్షురాలు సురువు శ్రీలత మాట్లాడుతూ పలు జిల్లాల మహిళా కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించి మహిళలకు కావలసినటువంటి ఏ విధమైన సహాయ సహకారాలను అయినా నేను అందిపోవడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె పేర్కొన్నారు. యువజన సంఘం అధ్యక్షుడు నల్లమారా అరుణ్ బాబు మాట్లాడుతూ యువత కూడా సంఘంలో సేవ చేసే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని సంఘంలోకి వచ్చి కుల సేవలు అందించాలని కోరారు అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనాల మా గురుతీ గోవిందా ప్రసాద్ స్వాగతొపాన్యసం చేస్తూ మొట్టమొదటిసారిగా జనరల్ బాడీ మీటింగ్ సత్యసాయి జిల్లా ధర్మవరంలో నిర్వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలకు మరిన్ని సేవలను విస్తరిస్తాం

### విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తాం

### ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయం

### సేవలు చేరవేయడంలో పారదర్శకత బాధ్యతతో పాటిస్తాం

### ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్వే నాయక్

### రూ,3,00,000లు చెక్కుల రూపంలో దాతలు వితరణ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో ఏర్పాటు చేసిన నూతన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సేవలును ప్రజలకు విరివిగా చేరవేయడంలో అంతం కాకుండా, అనంతం కావాలని పలువురు వ్యక్తులు ట్రస్ట్ చైర్మన్, ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సభ్యులకు సూచించారు. ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక మార్కెట్ యార్డు నూతన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కమిటీని ఏర్పాటు కార్యక్రమం ఆ ట్రస్ట్ చైర్మన్, ఉపాధ్యాయుడు, సేవకుడు ఎం బద్దే నాయక్ సభ అధ్యక్షతన సమావేశం కొనసాగింది. తొలత కరణం, రామకృష్ణ వ్యక్తి ట్రస్ట్ కు తొలి చెక్కును రూ,1,1,116లను చైర్మన్ కు అందించి తన ఉదార సవాన్ని చాటుకున్నారు. చెక్కులు అందజేసిన వారిలో నాగరాజు నాయక్, ప్రసన్న నాయక్, గంగన్న శివన్నలు, సెట్టూరు జడ్పిటిసి పాఠశాల 10,000 ఆర్థిక వితరణ చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినారు. వారిలో కే, తిమ్మారెడ్డి, చల్లా కిషోర్ ,ఎస్, కే, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లెనిన్ బాబు, మాధవ, మారుతి ,పాత్రికేయులు, తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. నేడు ప్రారంభమైన ట్రస్ట్ సేవలు నియోజకవర్గానికే పరిమితం కాకుండా, జిల్లా, రాష్ట్ర స్థాయిలో వ్యాప్తి చెందేలా ప్రాధాన్యత సంతరించుకునేలా ముందుకు పయనించాలని కోరారు. మదర్ తెరిసా ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న నినాదంతోఈ ఈ ట్రస్ట్ ప్రారంభించడం చాలా సంతోషంగా గర్వంగా ఉందన్నారు. ట్రస్ట్ చైర్మన్ బద్వే నాయక్ 2015 నుండి వ్యక్తిగతంగా ప్రజలు ఎంతోమందికి వెలకట్టలేని సేవలు కార్యక్రమాలను చేరవేయడాన్ని వక్తలు అభినందించి ధన్యవాదాలు ఆయనకు తెలిపారు. ట్రస్ట్ చేరవేసిన సేవలులో నిర్వాహకులకు చిత్తశుద్ధి ఉంటే ఆ సంస్థ లక్ష్యం కార్యాచరణలో సఫలం అవుతుందన్నారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కు ఎల్లవేళలా తాము చేదోడు వాదోడుగా ఉంటూ ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తామని వివరించారు. ఉపాధ్యాయుడు బద్దేనాయక్ వ్యక్తి మహెూన్నత స్థాయికి ఎదగడానికి ఆత్మవిశ్వాసం కీలకమన్నారు. ఆనాడు అంబేద్కర్ దేశానికి సేవలు చేరవేయడానికి ఎన్నో అవమానాలు ఎదుర్కొని ప్రజాదారణ పొందేలా సేవ చేశారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే బద్దె నాయక్ ఉపాధ్యాయుడు గొప్ప దృఢమైన సంకల్పంతో సేవలు ప్రజలకు చేరువేయడానికి అంతం కాకుండా అనంతరం కావాలని సూచించారు. రక్తదానంపై ప్రజల్లో అపోహ ఉందని, మూడు నెలలకు ఒకసారి రక్తదానం వితరణ చేసి ఆపదలో ఉన్న ప్రాణాలను పోయాలని, మేధావులు, యువకులకు పిలుపునిచ్చారు. పేదరిక నిర్మించడానికి చాలా చేతులు కావాలని, నాకు రెండు చేతులే ఉన్నాయని ఆర్డిటి వ్యవస్థాపకుడు, పాధార్ నినాదాన్ని ఆచరణలో అమలుకు స్వాగతించాలని ప్రజలను కోరారు. సమాజంలో పేదలు పేదలగానే ధనవంతులు ధనవంతులగానే మారిపోతున్నారు అన్నారు. దేశంలో 87% సంపద వుంటే 12 శాతం సంపద ప్రజలతో ఉందన్నారు. వేల సంఖ్యలో జనుల మధ్య పండుగ వాతావరణం లో ఇన్ఫినిటీ ట్రస్ట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయ వృద్ధులను ఉంటూ బద్దె నాకు సేవా రంగంలో కోహినూర్ వజ్రంల సేవలు చేరవేయడం చాలా గర్వంగా ఉందని అభిప్రాయపడ్డారు. జన్మించిన ప్రాంతానికి సేవలు చేరవేయడం అందరికీ సాధ్యం కాదన్నారు, అది కొందరికే సాధ్యమన్నారు. ట్రస్ట్ చైర్మన్, ఎం బద్దె నాయక్ మాట్లాడుతూ తాను పేదరికం అనుభవించి ఎదిగానని, దాతలు పలువురు వక్తలు చెక్కుల రూపంలో డబ్బును వితరణలు చేశారన్నారు. వితరణ దాతలు దేవునితో సమానమని వారిని అభినందించారు. ముఖ్యంగా విద్య వైద్యానికి పెద్దపీట వేస్తామని చెప్పారు. ప్రజల భారీ మద్దతుతో రూ. 3,00,000లు డబ్బును చెక్కుల రూపంలో తమకు అందజేశారని, ఆ నమ్మకాన్ని ఆచరణాలో వమ్ము చేయకుండా కృషి చేస్తామన్నారు. సేవా కార్యక్రమంలో ఒక్క రూపాయి సైతం పక్కదారి పట్టు కుండా బాధ్యత జవాబుదారితనంతో ముందుకు పయనిస్తామన్నారు. ఏడాదికి ఒకసారి ట్రస్ట్ సేవలకు వెచ్చించిన నిధులపై ప్రజలకు బహిరంగంగా రూపాయి సైతం వివరాలను శ్వేత పత్రం ద్వారా బహిర్గతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది తరలివచ్చిన ప్రజలకు ప్రతి పేరుపేరునా బద్దె నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో 'కామ్రేడ్ లెనిన్' శత వర్ధంతి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో ఆదివారం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో రష్యాలో అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించిన కామ్రేడ్ లెనిన్ మరణించి ఈరోజుటికి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. మార్క్స్, ఎంగిల్స్ రచనలను అధ్యాయనం చేసి రష్యా దేశ నిర్దిష్ట పరిస్థితులకు అనువయించి జార్ చక్రవర్తి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం నాయకత్వం కింద పోరాడినారు. మార్క్సిజం విప్లవ భావాలను ప్రచారం చేస్తున్నారని 1895 సంవత్సరంలో 15 నెలలు జైలు జీవితం, మూడు సంవత్సరాలు సైబీరియా దేశానికి ప్రవాసానికి అనాటి జార్ ప్రభుత్వం పంపించినది. అప్పటికే లెనిన్ అన్న అలెగ్జాండర్ ను జార్ చక్రవర్తిని హత్య చేయడానికి కుట్ర పన్నినారని ఉరిశిక్ష వేసి చంపడం జరిగినది. కామ్రేడ్ లెనిన్ ప్రవాసంలో ఉంటూనే ఇస్రాక( నిప్పురవ్వ )పత్రికను స్థాపించి పార్టీ నిర్మాణానికి ఉపయోగించినారు. 1914 సం.లో మొదటి ప్రపంచ యుద్ధం నుంచి 1917సం , అక్టోబర్ వరకు అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి విప్లవాని విజయవంతం చేసినారు. తర్వాత కామ్రేడ్ లెనిన్ 1924 జనవరి 21వ తారీఖున మరణించడం జరిగినది. నేడు దేశంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత భూస్వామ్య పెట్టుబడిదారి సామ్రాజ్యవాదం అనుకూల విధానాలతో కార్మిక, రైతుల మీద ఉక్కు పాదాన్ని మోపి పరిపాలించడం జరుగుతున్నది. మనువాద హిందూ మతోన్మాదంతో మతాలు కులాల మధ్య విభజన చేస్తూ ఘర్షలను సృష్టించడం జరుగుతున్నది. ఈ విధానాలను ఎదుర్కోవాలంటే మార్క్సిజం, లెనిన్ యిజం, మావోయిజం సిద్ధాంత ద్వారా ప్రజా ఉద్యమాల ద్వారానే హిందూ మతోన్మాద శక్తులను ఎదుర్కొనే పరిస్థితి ఉన్నది. మార్క్స్, ఎంగిల్స్, లెనిన్ సిద్ధాంతాలను ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతులను చేయడం ద్వారానే కామ్రేడ్ లెనిన్ కు నిజమైన నివాళులర్పించిన వారము అవుతామని తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, పట్టణ కార్యదర్శి చిన్నా, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు దేవేంద్ర, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, పిఓడబ్ల్యు నియోజకవర్గం కార్యదర్శి ఆశాబీ, షేక్షావలి, గోపి, ప్రతాప్, నారాయణ, జానయ్య పాల్గొన్నారు.



## మూర్ఛవ్యాధి రోగులు జాగ్రత్తలు పాటించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మూర్చ వ్యాధి రోగులు మందులు వాడడంతో పాటు జాగ్రత్తలు కూడా పాటించాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ గోపాలం శివన్నారాయణ తెలియజేశారు. జనవిజ్ఞానవేదిక (జెవివి)నగర కమిటీ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ దగ్గర గల జెవివి ఆఫీసులో ఆదివారం మూర్ఛ వ్యాధి శిబిరంను ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో విజయవాడకు చెందిన ప్రముఖ న్యూరాలజి స్పెషలిస్ట్ గోపాలం శివన్నారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ మూర్చ వ్యాధి అనేది మంత్ర,తంత్రాలకు నాటు వైద్యానికి నయం కాని జబ్బు అని దీనికి డాక్టర్లు సూచించిన మందులనే వాడాలని అన్నారు.మూర్చ వ్యాధి ఉన్న రోగులు నీళ్లలో ఈదడం,డ్రైవింగ్ చేయడం వంటి విషయాలలో చాలా జాగ్రత్తలు అవసరమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. చాలా తక్కువ మొత్తానికి రెండు నెలలకు సరిపడా మందులు ఇవ్వడం జరిగిందని కన్వీనర్ రామకృష్ణ తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి నగర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ పి.ప్రసూన, డాక్టర్ హరికిషోర్,జెవివి నగర అధ్యక్షులు రామిరెడ్డి,ప్రసాద్ రెడ్డి, ఎర్రిస్వామి, నూర్ మహమ్మద్, మన్సూర్, శివచరణ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

# బడుగుల విద్యాభివృద్ధికి ఈరేగౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఉపయోగపడాలి

## – టిడిపి రాష్ట్ర కుంచిటీగ వక్కలిగ సాధికార సమితి అధ్యక్షులు పాండురంగప్ప




మడకశిర మేజర్ న్యూస్ : ఆర్థికంగా చితికి అప్పుదు గున నియోజకవర్గ వ్యాప్తంగా ఉంటున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈరే గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ చేత అందించిన నాడే దివంగత ఈరేగౌడ్ ఆసయ సాదన చేకూరుతుందని టిడిపి రాష్ట్ర కుంచుటిగ వక్కలిగ సాధికార సమితి అధ్యక్షులు పాండురంగప్ప అభిప్రాయం వ్యక్తం చేశారు.ఆదివారం పట్టణంలోని పావుగడ రోడ్లు ఉంటున్న టిటిడి కళ్యాణమండపం ఆవరణంలో దివంగత ఈరే గౌడు తనయుడు మంజునాథ్ అధ్యక్షతన ,కుటుంబ సభ్యుడు హనుమంతగౌడ్, ఆయన కుటుంబ సభ్యులు అశేష జనసందోహం నడుమ ఆర్భాటంగా తొలిసారిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాండురంగప్ప మాట్లాడుతూ నియోజక వర్గంలోని అట్టడుగు భాగములో ఉన్న పేదలకు ట్రస్టు ద్వారా కనీస సౌకర్యాలు కల్పించినప్పుడే ట్రస్ట్ యొక్క సదుద్దేశ్యం ప్రజలకు ఉపయుక్తంగా వుంటుందన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు విద్యాభివృద్ధికి కావలసిన కనీస సౌకర్యాలు కల్పించి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థితికి చేరుకోవాలని అప్పుడే కీర్తిశేషులు కె ఈరే గౌడ్ ఆశయం నెరవేరినట్లు అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి హెచ్ బి నర్సే గౌడ్ , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల , టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కే ఈరన్న, తనయుడు డాక్టర్ సునీల్ , హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు బి ఎల్ ఆర్ రంగేగౌడ్ ,మాజీ ఎంపీపీ అశ్వత్త రామప్ప , రోళ్ళ జడ్పిటిసి అనంతరాజు, ప్రభాకర్ రెడ్డి , ఆనంద్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై కమిటి పేరుతో కాలయాపన?

## – ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ చేస్తామని బీజేపీ ప్రభుత్వం హామీ ఇచ్చి ఇప్పుడు కమిటి పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను దగా చేస్తోందని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏన్నో ఏళుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడుతున్నారన్నారు. రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ప్రతి సారి ఎన్నికల సమయంలో తాము వస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాటలు చెప్పి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వస్తున్నారే తప్ప మాదిగలకు ఇచ్చిన హామీని అమలు చేయడం లేదన్నారు. ఇటివల బీజేపీ ప్రభుత్వం కూడా మరో ముందడుగు వేసి త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటిస్తే మాదిగలు ఎంతో హర్షించరని, అయితే మరలా మాదిగల స్థితిగతులను అధ్యాయనం చేసేందుకు కమిటి ఏర్పాటు చేయడం దుర్మార్గమన్నారు. ఎస్సీ జాబితాలో ఉన్నప్పటికి మాదిగలు ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో అట్టడుగునా ఉన్నారని, ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. కేంద్రం కాలయాపన చేయకుండా వెంటనే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత కల్పించాలని, లేని పక్షంలో మాదిగల సత్తా ఎంటో బీజేపీ ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు.

# జిల్లా మహిళ సదస్సుకు తరలిరండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 25న అనంతపురం ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి అధ్యక్షతన అనంతపురం జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ హాల్ లో జరిగే జిల్లా మహిళ సదస్సును జయప్రదం చేయాలని మహిళ సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం జిల్లా కేంద్రంలో బాలికల వసతి గృహంలో విడుదల చేశారు. ఈసందర్భంగ ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో ఏదో ఒక మూలన మహిళలపై దాడులు అత్యాచారాలు వరకట్న వేధింపులు అవమానాలు జరుగుతూనే ఉన్నాయని పేరుకు మాత్రమే నిర్భయ చట్టం దిశ చట్టం అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ ఎక్కడ కూడ మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు. ప్రసంగాలలో మాత్రమే నేతలు మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తామని చెపుతున్నారే తప్ప క్షేత్రస్థాయిలో అది జరగడం లేదన్నారు. ఇలాగే ఉంటే మహిళలు భవిష్యత్తులో చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందని వాటన్నిటిని ఎదుర్కొనే దిశగా ప్రతి మహిళ ముందుకు రావాలని ఉద్యమాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెకులకుంట రామాంజనేయులు, మహిళలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టపరిహారం వెంటనే ప్రకటించాలి

శింగనమల మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సలకం చెరువు గ్రామ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ డి చిన్నప్ప యాదవ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిత్యం పోరాటాలలో ముందు ఉంటూ రైతు కార్మిక కర్షక హక్కుల కోసం నిత్యం పోరాటాలలో కొనసాగిస్తూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరుబాట కొనసాగిస్తూనే ఉంది రైతులు ప్రతి సంవత్సరం పంటలు పెట్టి ప్రకృతి కోపము వలన పాలకుల నిర్లక్ష్యం వలన రైతుల నష్టపోవడం జరుగుతున్నది కానీ పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు ఈ ఖరీఫ్ ,రబీ యందు అన్ని పంటలు నష్టపోవడం జరిగింది ప్రభుత్వం చెప్పిన విధంగా నష్టపోతే ఏసీజన్ లోని పరిహారముఅసీజన్ లోఇస్తాము అనే మాటలు నీటిమూటలుగా మారిపోయాయి ఇప్పటికైనా కేంద్రరాష్ట ప్రభుత్వాలు స్పందించి పంటల వారీగా పంట నష్టపోయిన పరిహారము అందించాలి వంటలు బీమా కూడా రైతులు అందించి ఆదుకోవాలి లేకుంటే రైతులు వలసల బాట తప్పవు ఈ కరువును జాతీయ



విపత్తుగా ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా రైతుల ఆదుకోవాలి లేకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించడం జరిగింది అందులో బాగానే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేసే పోరాటాలలో అన్ని వర్గాల వారు భాగస్వామ్యులుకావా లని పిలుపునిస్తూ సలకం చెరువు గ్రామంలో సిపిఐ గ్రామ కమిటీని 25 మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓబుల పతి,బయన్న , కోనప్ప గంగాధర, శివ, కుళ్లాయప్ప ,నల్లప్ప , సూర్యనారాయణ నారాయణమ్మ,శివమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 12వ పిఆర్‌సీ సత్వరమే అమలు చేయాలి

## – ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. నరసింహులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్లకు 12వ పి ఆర్ సి ని సత్వరమే అమలు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు డిమాండ్ చేశారు. ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా సబ్ కమిటీ సంయుక్త సమావేశం రాప్తాడు ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి శ్రీ బి నర్సింహులు విచ్చేసి ప్రసంగిస్తూ 12వ పిఆర్సి జూలై 2023 నుండి అమలు చేయాల్సి చేయాల్సి ఉందనీ, జూలై 2023న పిఆర్సి కమిటీ నియమించినప్పటికీ ప్రక్రియ ఏమాత్రం ముందు కొనసాగకుండా స్తంభించడం జరిగిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు జూలై 2023 నుండి 12వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదకొండవ పిఆర్సి లో బకాయి పడ్డ అన్ని ఆర్థిక సౌలభ్యాలను సత్వరమే చెల్లించాలని ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఉపాధ్యాయ సమస్యల పట్ల ఏమాత్రం స్పందించకుండా ఉండడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రావాల్సిన అన్ని బకాయిలను సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ఈ నెల 31న జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు




తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్, సిరాజుద్దీన్ ప్రసంగిస్తూ ఏ పి టి ఆర్ సంఘం ఉపాధ్యాయుల అభ్యున్నతికి హక్కుల కోసం రాజీలేని పోరాటాన్ని చేస్తుందని ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ఏ పి టి ఎఫ్ ప్రత్యక్షమై సత్వరమే సమస్యలు పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడవ సలహాదారు బి వెంకటేశులు, అసోసియేట్ ప్రధాన కార్యదర్శి బి హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, సుభద్ర మోహన్ రెడ్డి, బొమ్మయ్య, సతీష్ కుమార్ కార్యదర్శి లో డేనియల్, రామాంజనేయులు, రాందాస్ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్లు చెన్నకేశవ ,ఈరప్ప, రామ్మోహన్, అంజలీదేవి, శ్యామ్ రవి,ప్రత్యేక ఆహ్వానితులు నరేష్ కే రవి వన్నప్ప కదిరప్ప ఇమ్మన్యూయెల్ పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో స్థానికులకే ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వచ్చే సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు వెనుకబడిన వర్గాల సమస్యలపై ఉద్యమ పోరాటం, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన స్థానికులకే ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు కేటాయించాలని ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్ రామచంద్ర డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో ఆర్ఈఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉద్యమాల పురిటి గడ్డ అనంతపురం జిల్లాలో మేధావులకు నాయకులకు కొదవలేదని, అనంతపూర్ జిల్లాలో రాజకీయ పార్టీలు ఇతర జిల్లాల నుండి అడ్డంగా దిగుమతి చేసుకొని అనంతపూర్ జిల్లా వాసులు మనోభావాలను దెబ్బతీయడం దారుణమన్నారు. అనంతపూర్ జిల్లాలో నిరంతరము బడుగు బలహీన వర్గాల కోసం హక్కుల కోసం పోరాడుతూ మరోవైపు ఉద్యోగం చేసుకుంటూ ఉద్యోగ సైతం త్యాగం చేసి మనువాద పాలకులకు బలహీన వర్గాలకు చెందిన ఎండి నాగభూషణం, కమ్మూరు నాగరాజు, బుట్ట శ్రీధర్ లాంటి ఉద్యమకారులను తీసుకొని బడుగు బలహీన వర్గాలు కోల్పోయిన ఆత్మగౌరవాణి ఆత్మవిశ్వాసాలను హక్కులను ప్రయోజనాలను కోసం పోరాడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలు ఆ పార్టీలకు సపోర్ట్ చేసి తన ఆత్మ గౌరవం నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర ,గౌరవాధ్యక్షుడు వలిగొండ రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు పుట్టూరు సుధాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ గోవిందు, జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేష్ ,బీసీ ఓబీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టా శ్రీధర్ ,ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా రాయలసీమ అధ్యక్షుడు హెచ్ ఆకులప్ప మాదిగ, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేగవత్ మధు నాయక్ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

## – ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సదస్సు నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వెంకటసుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 50 వేల మంది ఉన్న ఆశా వర్కర్లకు ముఖ్యమంత్రి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.3500 వేతనంలో కలిపి రాష్ట్ర ప్రభుత్వం వేతనం పెంచినామనడం సరైంది కాదన్నారు.కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక్క కుటుంబం బతకాలంటే 26 వేలు అవసరం అని చెబుతున్న సందర్భంలో ఆశా వర్కర్లు 10 వేలతో ఎలా బతకాలన్నారు.ఆశా వర్కర్లు స్కీం వర్కర్లు అంటూనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు నిలుపుదలచేయడం దుర్మార్గం అన్నారు,అందుకే ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కరోనా తో మరణించిన ఆశాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న 50 లక్షల ఎక్సగ్రేషియా 5 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. మరణించిన ఆశాలకు 10 లక్షలు ఎక్సగ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు,సమస్యలు పరిష్కారం కాకపోతే దశలవారి ఆందోళనలు చేపతామన్నారు.ఈ సదస్సులో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులుఫాతిమా, చిట్టి, సుగుణ, దుర్గమ్మ, అనంతలక్ష్మి, హసీనా,అనీలమ్మ పాల్గొన్నారు.



## కాపు సంక్షేమ సేన జిల్లా మహిళా కమిటీ ఏర్పాటు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జనసేన పార్టీకి అండగా వీర మహిళలను తీర్చిదిద్దడమే కాపు సంక్షేమ సేన ముఖ్య ఉద్దేశమని కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు కాశెట్టి సంజీవ రాయుడు అన్నారు. అందులో భాగంగా నూతనంగా కాపు సంక్షేమ సేన మహిళా విభాగాన్ని ఏర్పాటు చేశారు. అనంతపురం జిల్లా అధ్యక్షురాలుగా పేరూరు మహాలక్ష్మిని నియమించారు. గౌరవాధ్యక్షురాలుగా అనసూయ, ఉపాధ్యక్షురాలుగా భాగ్యలక్ష్మి, రామిశెట్టి అంబిక, బొబ్బిలి ఉమా, ప్రధాన కార్యదర్శిగా మధుమిక, కార్యదర్శిగా మధులిక, నగర అధ్యక్షురాలుగా కాసెట్టి సావిత్రి, ఉపాధ్యక్షురాలుగా జక్కిరెడ్డి పద్మావతి, కార్యదర్శిగా గుత్తి సుమలతలను నియమించారు. కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన రాష్ట్ర నాయకులు పేరూరు శ్రీనివాసులు, ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ గ్రంథి దివాకర్, గౌరవ సలహాదారులు వెన్నెల క్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అర్జా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తోట ప్రకాష్, జిల్లా కార్యదర్శులు పున్నం శ్రీధర్, ఏ.రామక్రిష్ణ, మనేరి సురేష్, గంటా రామాంజనేయులు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, శింగనమల, నియోజకవర్గ వర్కింగ్ ఇన్చార్జ్ చొప్ప చంద్రశేఖర్, అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ పున్నం రమేష్, ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి రామమోహన్, కార్యదర్శి తోట మోహన్, కుల పెద్దలు కే.లక్ష్మన్న, రామాంజనేయులు, నాగేంద్రప్రసాద్, ముదిగుబ్బ కాపు సంక్షేమ సేన మండల అధ్యక్షులు కావేటి అశోక్, శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి కోన చంద్రశేఖర్, గుత్తి బలిజకుల పెద్దలు ఆదినేని రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## 28న రాజమండ్రిలో సభకు తరలిరండి : యుటిఎఫ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పాత పెన్షన్ సాధనకై జనవరి 28న రాజమండ్రిలో అన్ని రాజకీయ పార్టీల్ని ఆహ్వానిస్తూ సభ నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య తెలిపారు. ఆదివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశము నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ తర్వాత ప్రభుత్వ ఉద్యోగులుగా చేరిన వారందరికీ పాత పెన్షన్ స్థానంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం అమలులోకి వచ్చిందని, ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ తమకు వద్దని, పాత పెన్షన్ పునరుద్ధరించాలని పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటం చేశారని, చేస్తూనే ఉన్నారని గుర్తు చేసారు. 2019 ఎన్నికలకు ముందు ఉపాధ్యాయులు, ఉద్యోగులు చేసిన పోరాటాల ఫలితంగా ఆనాడు తెలుగు దేశం ప్రభుత్వం 50% పెన్షన్ మాత్రం ఇస్తామని ప్రకటిస్తే నాడు పాదయాత్ర చేస్తున్న జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో పాత పెన్షన్ అమలు చేస్తానని వాగ్దానం చేశారు. అధికా రంలోకి వచ్చిన తర్వాత 4 సంవత్సరాలు తర్వాత పాత పెన్షన్ సాధ్యం కాదని, సిపిఎస్ కంటే మెరుగైన జిపిఎస్ విధానాన్ని తీసుకొస్తున్నామని తెలిపారు. 30–35 సం౹౹ఎలు ప్రభుత్వం కోసం, ప్రజల కోసం పనిచేసిన ఉద్యోగికి పాత పెన్షన్ విధానం జీవిత భద్రతనిస్తుందనీ తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ త్వరలో ఆంధ్రప్రదేశ్లో సాధారణ ఎన్నికలు జరుగనున్నాయి. ప్రతి




రాజకీయ పార్టీ తాము అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తారో మేనిఫెస్టో విడుదల చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికి పాత పెన్షన్ అమలు చేస్తామని వారి మేనిఫెస్టోలో పెట్టాలని యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నదనీ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలను జనవరి 28 రాజ మండ్రిలో జరుగుతున్న పాత పెన్షన్ సాధనకై సభకు ఆహ్వానించి పాత పెన్షన్ విధానం అమలుపై వారి వైఖరి స్పష్టం చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వాన పత్రాలు అందించి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రమణయ్య సహా అధ్యక్షులు రామప్ప చౌదరి సహాధ్యక్షురాలు సరళ జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రాష్ట్ర కౌన్సిలర్లు ఈశ్వరయ్య దేవేంద్రమ్మ జిల్లా కార్యదర్శి ప్రమీల రఘురామయ్య శేఖర్ ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.